గురువారం
03 ఏప్రిల్
2025

పేజీలు : 06
సంపుటి : 04
సంచిక : 125

TELTEL/2021/81079

ఆంధ్రప్రదేశ్

తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

ఎడిటర్ : అనిల్ కుమార్

హైదరాబాద్ | CIRCULATED FROM TELANGANA AND ANDRAPRADESH



B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231

RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com

కావలెను

విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.

సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231




- పెట్టుబడులతో ముందుకు వస్తే అభివృద్ధి సాధ్యం
- నూతన ఆవిష్కరణలకు ఎపి హబ్ కావాలి
- పారిశ్రామికవేత్తలు, విద్యావేత్తలతో భేటీలో చంద్రబాబు

## రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌కు

# సహకరించండి

**అమరావతి, అక్షరవిజేత :** రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన 'రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్'ని తీర్చి దిద్దేందుకు... 'వన్ ఫ్యామిలీ-వన్ ఎంటర్‌ప్రెన్యూర్' సంకల్పాన్ని నిజం చేసేందుకు పారిశ్రామికవేత్తలు, కార్పొరేట్ సంస్థలు, ప్రొఫెసర్లు, మేధావులు ముందుకు రావాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ నుంచి కొత్తగా పారిశ్రామిక వేత్తలు రావాలని, నూతన ఆవిష్కరణలకు ఏపీ హబ్ కావాలని, అదే స్థాయిలో పెట్టుబడులు కూడా ఆశిస్తున్నామని అన్నారు. అందిరిలో స్ఫూర్తి నింపేందుకే ఇన్నోవేషన్‌కు హబ్‌కు రతన్ టాటా వంటి గొప్ప వ్యక్తి పేరు పెట్టామని చెప్పారు. బుధవారం సచివాలయంలో పలువురు ప్రముఖ పారిశ్రామిక వేత్తలు, విద్యావంతులతో 'రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్' గురించి ముఖ్యమంత్రి సమావేశం అయ్యారు. ఆర్టీఐహెచ్ వైస్ చైర్మన్‌గా వ్యవహరిస్తున్న టాటా గ్రూపు, టాటా సన్స్ చైర్మన్ ఎన్ చంద్రశేఖరన్ సహా మరికొందరు ప్రముఖులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశంలో పాల్గొన్నారు. భారతీయులు దేశవిదేశాల్లో ఎంటర్‌ప్రెన్యూర్లుగా ఎదిగారని, అలాగే తలసరి ఆదాయంలోనూ విదేశీయులు కన్నా ఎక్కువ ఆర్జిస్తున్నా రని, వారిలో 30 శాతం తెలుగు ప్రజలు ఉన్నందుకు తనకు గర్వంగా ఉందని ముఖ్యమంత్రి అన్నారు. నిజానికి ఇప్పుడు తెలుగు ప్రజలు ఈ స్థాయికి చేరుకోవడానికి తాను మొదటిసారి ముఖ్యమంత్రి అయినప్పుడు తీసుకువచ్చిన సంస్కరణల ఫలితమని వివరాలు 2లో

# లోక్‌సభలో వక్ఫ్ చట్ట సవరణ బిల్లు

- చట్ట సవరణ ఎవరికీ వ్యతిరేకం కాదు
- లేకుంటే పార్లమెంట్ స్థలం కూడా వక్ఫ్‌దే అంటారు
- కేంద్రమంత్రి కిరణ్ రిజిజు సంచలన వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ, అక్షరవిజేత :** వక్ఫ్ చట్టంపై వాడీవేడీ చర్చ జరిగింది. లోక్‌సభలో బిల్లుపై పలువురు ఎంపిలు తమ అభిప్రా యాలను తెలియచేశారు. వక్ఫ్ చట్ట సవరణ జరగకుంటే...పార్లమెంట్ భవనం కూడా దాని కిందకు వచ్చేదని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు అన్నారు. కేంద్ర ప్రభుత్వం బుధవారం లోక్‌సభ ముందుకు వక్ఫ్ సవరణ బిల్లును తీసుకు వచ్చింది. ఈ బిల్లును సభలో కేంద్ర మైనార్టీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ప్రవేశపెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రతిపక్షం కాంగ్రెస్ పార్టీపై విమర్శలు గుప్పించారు. యూపీఏ హయాంలో ఈ వక్ఫ్ చట్టంలో కీలక మార్పులు చోటు చేసుకున్నాయని ఆయన ఆరోపించారు. 1970 నుండి ఢిల్లీలో జరుగుతున్న ఒక కేసులో పార్లమెంట్ భవనంతో సహా అనేక ఆస్తులు ఉన్నాయన్నారు. ఢిల్లీ వక్ఫ్ బోర్డు వీటిని క్లెయిమ్ చేసింది.. ఈ కేసు ప్రస్తుతం కోర్టులో ఉందని గుర్తు చేశారు. కానీ అప్పుడు యుపిఎ 123 ఆస్తులను డీనోటిఫై చేసి వక్ఫ్ బోర్డుకు ఇచ్చిందని కేంద్ర మంత్రి రిజిజు పేర్కొన్నారు. వివరాలు 2లో

# క్లైమాక్స్‌కు చేరిన చంద్రబాబు మోసాలు

- సూపర్ సిక్స్ పథకాలకు నిధులు లేవంటూ అబద్ధాలు
- తెల్ల రేషన్ కార్డుదాల సంఖ్యను తగ్గించే ఎత్తులు
- స్థానిక ఎన్నికల్లో వేలుపెట్టి భంగపడ్డ టిడిపి
- స్థానిక ప్రజాప్రతినిధులతో వైకాపా అధినేత జగన్



**అమరావతి, అక్షరవిజేత :** చంద్ర బాబు మోసాలు క్లైమాక్స్‌కు చేరుకుంటున్నాయని, పి-4 అనే కొత్త మోసాన్ని మొదలుపెట్టాడని, మరోసారి ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుపై వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్మోహ న్‌రెడ్డి ఫైర్ అయ్యారు.. వైఎస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో వైఎస్సార్సీపీ స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులతో సమావేశమైన ఆయన. కూటమి ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. సమాజంలో ఉన్న 20 శాతం పేదవాళ్ల బాగోగు లకు 10 శాతం మందికి అప్పగిస్తాననడం దారుణమన్నారు. రాష్ట్రంలో తెల్ల రేషన్ కార్డులు ఎన్ని ఉన్నాయో చంద్రబాబుకు తెలుసా అన్నారు. రాష్ట్రంలో 1.61 కోట్ల కుటుంబాలు ఉంటే అందులో 1.48 కోట్ల కుటుంబాలకు వివరాలు 2లో



# ఆంధ్రలో తొలి బర్డ్‌ఫ్లూ మరణం

## - వ్యాధి సోకి చిన్నారి మృతి

**పల్నాడు,ఏప్రిల్ 02** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తొలి బర్డ్ ఫ్లూ మరణం సంభవించింది. పల్నాడు జిల్లా నరసరావుపేటకి చెందిన రెండేళ్ల చిన్నారి బర్డ్ ఫ్లూ వైరస్ తో మృతి చెందింది. పచ్చి కోడి మాంసం తినడం వల్ల బర్డ్ ఫ్లూ సోకి మరణించిందని ఎయిమ్స్ వైద్యులు ధృవీకరించారు. గత నెల 4వ తేదీన జ్వరం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులతో మంగళగిరి ఎయిమ్స్‌లో చిన్నారిని జాయిన్ చేశారు. చిన్నారి మృతి చెందినట్లు డాక్టర్లు ప్రకటించారు. అయితే, చికిత్స అందించే సమయంలో వివరాలు 2లో

# ప్రకాశం జిల్లాను గుండెల్లో పెట్టుకుంటాం

- అభివృద్ధిలో ముందుకు నడిపిస్తాం
- కనిగిరిలో సీబీజీ ప్లాంట్ భూమిపూజలో లోకేశ్



**ఒంగోలు, అక్షరవిజేత :** ప్రకాశం జిల్లాని గుండెల్లో పెట్టుకుని అభివృద్ధి చేస్తామని మంత్రి నారా లోకేష్ అన్నారు. కనిగిరి నియోజక వర్గంలో సీబీజీ ప్లాంట్ కు భూమి పూజ చేశారు. అనంతరం బహిరంగ సభలో మాట్లాడుతు.. ప్రకాశం జిల్లా అంటే గుర్తుకొచ్చేది పౌరుషం, ప్రేమ.. 2019లో ఎదురు గాలి ఉన్నా నాలుగు సీట్లు గెలిపించారు.. 2024లో 10 సీట్ల లో గెలిపించారు. అమరావతి రాజధానిగా అందరి ఆమోదంతో ప్రకటించాం.. గత ఐదేళ్లలో రాష్ట్రంలో విధ్వంసం జరిగింది.. వాటాలు ఇవ్వలేదని రాష్ట్రానికి వచ్చిన కంపెనీలు తరిమేశారని మండిపడ్డారు. గత ఐదేళ్లలో రాష్ట్రానికి తెచ్చిన ప్రాజెక్టు గురించి చెప్పమని పులివెందుల ఎమ్మెల్యే కి సవాల్ చేశాను.. కానీ పులివెందుల ఎమ్మెల్యే నుండి సౌండ్ లేదు.. ఐదు సంవత్సరాల్లో 20 లక్షల వివరాలు 2లో




## ఏపి అభివృద్ధికి కట్టుబడి ఉన్న బిజెపి

### - ఎమ్మెల్సీగా ప్రమాణం చేసిన సోము వీర్రాజు

# ఎమ్మెల్సీగా నాగబాబు ప్రమాణం

## - అభినందించిన మంత్రి అచ్చన్నాయుడు


**అమరావతి, అక్షరవిజేత :** జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. నాగబాబు శాసన మండలి సభ్యునిగా బుధవారం శాసన మండలి చైర్మన్ శ్రీ మోషేన్ రాజు సమక్షంలో ప్రమాణం చేసి బాధ్యతలు చేపట్టారు. గత మార్చి నెలలో జరిగిన శాసన సభ్యుల కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమిలో భాగంగా జనసేన అభ్య ర్థిగా పోటీకి దిగిన నాగబాబు శాసన మండలి సభ్యునిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సూచనలకు అనుగు ణంగా బుధవారం శాసన మండలిలో ప్రమాణం చేసి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా నాగబాబుకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు , శాసన మండలిలో ప్రభుత్వ



విప్ పిడుగు హరిప్రసాద్ , ఎమ్మెల్యేలు ఆరణి శ్రీనివాసులు , నల్లమిల్లి రామకృష్ణారెడ్డి , ఎమ్మెల్సీ జయమంగళ వెంకట రమణ , మాజీ ఎమ్మెల్యే, పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు సామినేని ఉదయ భాను తదితరులు శు భాకాంక్షలు తెలియచేశారు. నాగబాబు మర్యాద పూర్వకంగా సిఎం చంద్రబాబును కలిశారు.

# విశాఖలో ప్రేమోన్మాది దాడిలో తల్లి మృతి

- కూతరు పరిస్థితి విషమం..ఆస్పత్రిలో చికిత్స
- నిందితుడని గంటల్లోనే పట్టుకున పోలీసులు
- ఘటనపై సిఎం బాబు, మంత్రి అనిత దిగ్భ్రాంతి



**విశాఖపట్టణం, అక్షరవిజేత :** మధుర వాడ పోలీస్‌స్టేషన్ పరిధిలో దారుణం చోటు చేసుకుంది. స్వయంకృషి నగర్‌లో ఓ అమ్మాయి, ఆమె తల్లిపై ప్రేమోన్మాది దాడి వివరాలు 2లో





## ఆంధ్రలో తొలి బర్డ్‌ఫ్లూ మరణం

(మొదటి పేజీ తరువాయి)

చిన్నారి గొంతు, ముక్కు నుంచి స్వాబ్ శాంపిల్స్ సేకరించి పరీక్షలకు పంపించారు. నివేదిక అనుమానంగా రావడంతో పూణేలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ ల్యాబ్ కు శాంపిల్స్ పంపారు వైద్యులు. అయితే, చిన్నారికి హెచ్5 ఎన్1 వైరస్ గా నిర్ధారణ అయింది. బర్డ్ ఫ్లూ మృతిగా తేలడంతో వైద్యారోగ్య శాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. బర్డ్ ఫ్లూ తో మృతి చెందిన చిన్నారి కుటుంబ సభ్యుల నుంచి శ్వాబ్ శాంపిల్స్ డాక్టర్లు సేకరించారు. ముందు జాగ్రత్తగా మరిన్ని వైద్య పరీక్షల కోసం శాంపిల్స్ తీసుకున్నారు. శ్వాబ్ శాంపిల్స్ ను ఎయిమ్స్, పూణే వైరాలజీ ల్యాబ్ కు అధికారులు పంపనున్నారు. చుట్టుపక్కల ఎవరూ జ్వరంతో బాధపడడం లేదని గుర్తించారు. చిన్నారి కుటు-ంబం నివాసం ఉండే ఇంటికి కిలోమీటరు దూరంలో మాంసం దుకాణం నిర్వహిస్తున్నట్లు- వైద్యాధికారులు గుర్తించారు. కుటుంబ సభ్యులు మాట్లాడుతూ మార్చ్ 4న పాపకి జ్వరం రావడంతో నరసరావుపేట ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించాం.. పరిస్థితి విషమంగా ఉండటంతో మంగళగిరి ఎయిమ్స్ లో జాయిన్ చేశారు.. 10 రోజుల చికిత్స తర్వాత పాప చనిపోవడం జరిగింది.. వైద్యులకు అనుమానం వచ్చి పూణే ల్యాబ్ కి రక్త నమూనాలు పంపించారు. నిన్న వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ఇంటికి వచ్చి మీ పాప బర్డ్ ఫ్లూ వ్యాధితో చనిపోయింది అని చిన్నారి పెద్దనాన్న చెప్పారు.

## ప్రకాశం జిల్లాను గుండెల్లో పెట్టుకుంటాం

(మొదటి పేజీ తరువాయి)

ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చాము. మా బ్రాండ్ సిబిఎన్.. ఎన్నికల్లో సైకో పాలనకి బైబై చెప్పారు.. రాష్ట్రానికి అనేక కంపెనీ రాబోతున్నాయి.. రిలయన్స్ ఫౌండేషన్ ధీరుబాయి అంబానీ, సీఎం చంద్రబాబు కి మధ్య మంచి సంబంధాలు ఉన్నాయి.. ఏపీ అంటే స్పీడ్ ఆఫ్ బిజినెస్ అని చూపిస్తాం.. కంప్రెస్డ్ బయో గ్యాస్ ఎ÷-లాంట్ లు ఏపీలో పెట్టేందుకు రిలయన్స్ ముందుకు వచ్చిందని తెలిపారు. మొదటి ప్లాంట్ నిర్మాణం కనిగిరిలో చేస్తున్నాం.. ఈ పెట్టుబడుల ద్వారా ఏపీలో 2.50లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయి.. కనిగిరిలో యువగళంలో ఇచ్చిన మొదటి హామీని నిలబెట్టుకున్నాను. సిబిజి ఎ÷-లాంట్ వలన రైతులకు మేలు జరుగుతుంది.. ప్రకాశం జిల్లా ఎప్పుడు వచ్చినా నా పాదయాత్ర గుర్తొస్తుంది. అందరూ నా చేతులు గీరారు... కొంత మంది కొరికారు. కనిగి రిలో రైల్వే ప్రాజెక్టు కోసం కృషి చేస్తాం.. వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేయడం కూటమి ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.పవన్ కళ్యాణ్ ఏమనుకున్నా సాధించే వ్యక్తి.. పవన్ కళ్యాణ్ నాకు అన్న.. గత ప్రభుత్వం జలజీవన్ మిషన్ నిధులు దుర్వినియోగం చేశారు.. పవన్ కళ్యాణ్ ఢిల్లీ వెళ్లి మళ్లీ నిధులు తీసుకువచ్చారు.. వైసీపీ పరిస్థితి చూస్తే జాలేస్తుంది.. వాళ్లు పని చేయరు.. ఇంకొ కరిని పని చేయనివ్వరు.. సిబిజి ప్లాంట్ కి వైసీపీ నాయకులు అడ్డుపడొద్దు.. అడ్డుపడే వాళ్ళ పేర్లు రెడ్ బుక్ లోకి ఎక్కు తాయి.. సైకో పాలనకి తెలుగుదేశం పార్టీ తగ్గేదే లేదని ఆనాడే చెప్పా.. 94 శాతం సీట్లలో ఎన్డీఏ కూటమిని గెలిపించారు.. త్వరలో ట్రిపుల్ ఐటీకి శంకుస్థాపన చేస్తామని లోకేష్ వెల్లడించారు.

## ఎపి అభివృద్ధికి కట్టుబడి ఉన్న బిజెపి

**• ఎమ్మెల్సీగా ప్రమాణం చేసిన సోము వీర్రాజు**

**అమరావతి,ఏప్రిల్ 02:** టీడీపీ - జనసేన - బీజేపీ ఒకే ఆలోచనతో ఉన్నాయని, అది ఆంధప్రదేశ్ అభివృద్ధి అని భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు. అన్నారు. ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా ఎన్నికైన ఆయన.. శాసన మండలిలో ప్రమాణ స్వీకారం చేశారు.. సోము వీర్రాజు చేతమండలి చైర్మన్ మోషేన్ రాజు ప్రమాణం చేయించారు. అలాగే ఇతర ఎమ్మెల్సీలు కూడా ప్రమాణం చేశారు. వీరికి మండలి నిబంధనలకు సంబంధించిన పుస్తకాలను అందించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన సోము వీర్రాజు.. కీలక వ్యాఖ్యలు చేశారు.. ఏపీ ముఖచిత్రాన్ని అభివృద్ధి రూపంలో మార్చాలని సీఎం చంద్రబాబు సంకల్పంతో ఉన్నారని తెలిపారు.. అమరావతిలో రాజధాని అభివృద్ధి చేస్తున్నారు.. ఆంధ్రప్రదేశ్, అమరావతి అభివృద్ధికి కేంద్ర సహకారం కూడా ఉంటు-దన్నారు.. ఆంధ్రప్రదేశ్ లో హైదరాబాద్ లాంటి నగరం నిర్మాణం జరుగుతోంది.. ప్రధాని నరేంద్ర మోడీ అన్ని రకాలుగా సహకరిస్తున్నారని వెల్లడించారు.



## రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌కు సహకరించండి

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించడం, ఇంజినీరింగ్ కాలేజీలు నెలకొల్పడం, మైక్రోసాఫ్ట్ సహా ప్రముఖ కంపెనీలు ఏర్పాటయ్యేలా చూడటంతో హైదరాబాద్ దశ-దిశ మారిపోయిందన్నారు. నాడు హైదరాబాద్‌ను ఐటీ-హబ్ చేసినట్టు-గానే, ఇప్పుడు అమరావతిని క్వాంటమ్ వ్యాలీ చేయాలనేది తన సంకల్పంగా చెప్పారు. అలాగే 'వన్ ఫ్యామిలీ - వన్ ఐటీ- ప్రొఫెషనల్' అని గతంలో తాను చేసిన ప్రయత్నాలు మంచి ఫలితాలు ఇచ్చాయని గుర్తు చేశారు. భారతీయులు ఎక్కడ ఉన్నా ఆయా ప్రాంతాలను, అక్కడ పరిస్థితులను ఆకళింపు చేసుకుని ప్రతిభతో రాణిస్తున్నారని అన్నారు. దూరం అనేది ప్రపంచంలో ఒక సమస్య కాదన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ వైపు అడుగులు వేశామన్నారు. గతంలో తమ ప్రభుత్వం పీ3 కార్యక్రమాన్ని చేపట్టిందని దాంతో కొన్ని కుటు-ంబాలు ఆర్థికంగా నిలదొక్కుకున్నాయని... ఈసారి జీరో పావర్టీ-పీ4 కార్యక్రమాన్ని ప్రవేశపెట్టినట్టు- ముఖ్యమంత్రి చెప్పారు. సమాజంలో ఉన్నత వర్గాలు, అట్టడుగున ఉన్న పేదలకు అండగా నిలవడమేనని అన్నారు. అంబేద్కర్, అబ్దుల్ కలాం వంటి వారు ఇతరుల సహాయంతోనే పైకి వచ్చారని ముఖ్యమంత్రి వివరించారు. మీరందరూ కూడా సమాజంలో సమానతల కోసం, పేదరిక నిర్మూలనకు కదిలిరావాలని, అందరూ పీ4 కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు. 'వన్ ఫ్యామిలి-వన్ ఎంటప్రెన్యూర్', జీరో పావర్టీ-పీ4 కార్యక్రమాలు ఎంతో ఉన్నతమైనవని... ముఖ్యమంత్రి ఆశయంపై సమావేశానికి హాజరైన పలువురు హర్షం వ్యక్తం చేశారు. మరోవైపు వచ్చే ఏడాది కల్లా అమరావతిలో బిట్స్ పిలానీ క్యాంపస్ ఏర్పాటు- చేసి ఫస్ట్ బ్యాచ్ అడ్మిషన్లు చేపడతామని బిట్స్ పిలానీ వైస్ చాన్సలర్ వి.రామగోపాలరావు, అలాగే అమరావతి క్వాంటమ్ వ్యాలీలో కూడా తాము భాగస్వామి కావాలనుకుంటు-న్నామని చెప్పారు. విశాఖపట్నంలో జీఎంఆర్ ఐటీ- ఇన్నోవేషన్ సెంటర్ ఏర్పాటు చేస్తామని జీఎంఆర్ సంస్థల అధినేత జీఎంఆర్ అన్నారు. వచ్చే ఐదేళ్లలో 20,000 స్టార్టప్‌లు ఏర్పాటు అయ్యేలా చూడాలనేది ప్రభుత్వ లక్ష్యం. దీంతో లక్ష మందికి ఉద్యోగాలు లభిస్తాయి. 10 సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లు వస్తాయి. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌గా అమరావతి ఉంటుంది. దీనికి గ్రూపు లీడర్‌గా టాటా గ్రూపు ఉంటుంది. ఎల్ అండ్ టీ-, ఎఎంఎన్ఎస్ పార్టనర్లుగా వ్యవహరిస్తాయి. అమరావతి హబ్‌కు రాష్ట్రంలో 5 స్పోక్స్ అనుబంధంగా ఉంటాయి.

## లోక్‌సభలో వక్ఫ్ చట్ట సవరణ బిల్లు

(మొదటి పేజీ తరువాయి)

అయితే ఈ వక్ఫ్ సవరణ బిల్లు ఈ రోజు లోక్‌సభలో ప్రవేశపెట్టకుంటే.. పార్లమెంట్ భూమి సైతం వక్ఫ్ ఆస్తి అనే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం వక్ఫ్ చట్టంలోని పలు క్రూరంగా పరిగణించే అంశాలను తమ ప్రభుత్వం తొలగించిందన్నారు. అంతేకాకుండా.. దక్షిణ భారతంలోని పలు రాష్ట్రాలు తమిళనాడు, కర్ణాటకలోని పలు దేవాలయాలతోపాటు హర్యానాలోని వివిధ గురుద్వార్‌లను ముస్లిం సమాజం వక్ఫ్ భూమిగా క్లయిమ్ చేసిందని రిజిజు ఈ సందర్భంగా వివరించారు. అయితే తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేయకూడదంటూ.. ప్రతిపక్షాలకు కేంద్ర మంత్రి రిజిజు చురకలంటించారు. ఈ అంశాన్ని రాజకీయం చేయడానికి ప్రతిపక్షాలు నడుం బిగించాయని మండిపడ్డారు. ఈ బిల్లుపై అన్ని వర్గాల అభిప్రాయాలు తీసుకున్నామని ఆయన ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ బిల్లును తీసుకురాకపోతే.. పార్లమెంట్ భూమిని కూడా వక్ఫ్ ఆస్తిగా చెబుతారని అన్నారు. బిల్లు గురించి విపక్షాలు అసత్య ప్రచారం చేశాయి. అందులోని అంశాలను లేవనెత్తి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయి. 1954లో తొలిసారి వక్ఫ్ చట్టం అమల్లోకి వచ్చింది. అది అప్రజాస్వామికం అని ఆనాడు ఎవరూ చెప్పలేదు. పార్లమెంట్ ఉభయ సభ్యులతో కూడిన జేపీసీకి అభినందనలు. మొత్తం 284 ప్రతినిధులు, 25 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల వక్ఫ్ బోర్డులు జేపీసీలో తమ వాదనలు వినిపించాయి. మేం బిల్లులో కొన్ని సానుకూల మార్పులు చేస్తే.. మమ్మల్ని ఎందుకు ప్రశ్నిస్తున్నారు. ఈ బిల్లు తీసుకుని రాకపోతే.. కొందరు పార్లమెంట్ భవనాన్ని కూడా వక్ఫ్ ఆస్తిగా పేర్కొంటారని సంచలన వ్యాఖ్యలు చేశారు. అయితే ఈ స్పందనకు గతంలో ఏఐయూడీఎఫ్ చీఫ్ బద్రుద్దీన్ అజ్మల్ చేసిన వ్యాఖ్యలు కారణం. దేశ రాజధానిలోని పార్లమెంట్ భవనం, దాని పరిసర ప్రాంతాలు వక్ఫ్ ఆస్తికి సంబంధించినవని అజ్మల్ అప్పట్లో వాదించారు. వక్ఫ్ బిల్లు ముస్లిం సమాజానికి చెందిన మత విశ్వాసాలకు ఎలాంటి ఆటంకం కలిగించదు. ఇది కేవలం ఆస్తుల నిర్వహణకు సంబంధించిన విషయం మాత్రమే. ఈ బిల్లుకు మద్దతిచ్చేవారు, వ్యతిరేకించే వారు ఎప్పటికీ గుర్తుండిపోతారు. పేద ముస్లింలకు వక్ఫ్ ఆస్తులను ఉపయోగించాలి. వారిని అలా వదిలేయకూడదు. వారి ఉన్నతి కోసం మోదీ ప్రభుత్వం ఏవైనా చర్యలు తీసుకుంటే ఎందుకు వ్యతిరేకిస్తున్నారని అన్నారు. ముస్లిం ప్రతినిధులు ఆ బిల్లును ఆహ్వానించారు. వీలైనంత త్వరగా దీనికి ఆమోదం లభించాలని ఆ వర్గంలోని పేదలు కోరుకుంటున్నారు. అలాగే రిజిస్టర్ చేసిన ఆస్తి విషయంలో ఎవరూ జోక్యం చేసుకోరు. ప్రభుత్వం తీసుకువచ్చిన సంస్కరణలతో ముస్లిం మహిళలు, పిల్లలకు వారి హక్కులు దక్కుతాయి. ప్రభుత్వ భూమి విషయంలో వివాదం తలెత్తితే కలెక్టర్ కంటే పైస్థాయి వ్యక్తి తీర్పు ఇవ్వాలంటూ జేపీసీ చేసిన ప్రతిపాదనను మేం అంగీకరించాం అని రిజిజు స్పష్టత ఇచ్చారు. మరోవైపు విపక్షాలు దీనిని వ్యతిరేకిస్తున్నాయి. ఈ బిల్లుకు వ్యతిరేకంగా కోల్‌కతాలో మార్చ్ జరిగింది. ఇక ఈ వక్ఫ్ బోర్డు విషయంతో తాము క్లియర్‌గా ఉన్నామని ఆయన స్పష్టం చేశారు. ఆ క్రమంలో కేంద్ర, రాష్ట్ర వక్ఫ్ బోర్డ్‌లలో ఇద్దరు ముస్లిమేతర వ్యక్తులు ఉండాలని నిర్ణయించామన్నారు. అలాగే ఈ వక్ఫ్ బోర్డులల్లో ముస్లిం మహిళలకు చోటు- ఉండడం లేదని తెలిపారు. దీంతో ఈ బోర్డుల్లో ఇద్దరు ముస్లిం మహిళలకు స్థానం కల్పిస్తామన్నారు. మరోవైపు బిహార్ అసెంబ్లీ ఎన్నికలు ఈ ఏడాదిలో జరగనున్నాయని.. ఆ రాష్ట్రంలో 17 శాతం మైనార్టీల ఓట్లు- ఉన్నాయి. అందుకోసమే ఈ బిల్లును తీసుకు వస్తున్నారంటూ ప్రతిపక్షాలు ఆరోపణ చేస్తున్నాయి. అంతకు ముందు కాంగ్రెస్ పార్టీ సభ్యులు గౌరవ్ గోగోయ్ మాట్లాడుతూ.. ఈ బిల్లుపై తప్పు దొవ పట్టించే ప్రయత్నాన్ని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు చేస్తున్నారంటూ మండిపడ్డారు. అంతేకాకుండా.. ఈ బిల్లు సవరణలు సమర్పించడానికి ఒక ఏడాది ముందు, 2023లో జరిగిన పార్లమెంటరీ కమిటీ- నాలుగు సమావేశాలు జరిగాయని.. వాటిలో దేనిలోనూ మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఈ బిల్లును ఎందుకు ప్రస్తావించలేదని కేంద్ర ప్రభుత్వాన్ని రంజన్ గొగోయ్ సూటిగా ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు పై విధంగా స్పందించారు.

## క్లైమాక్స్‌కు చేరిన చంద్రబాబు మోసాలు

(మొదటి పేజీ తరువాయి)

దారిద్య్రరేఖకు దిగువన ఉన్నారు. రాష్ట్రంలో ఆదాయ పన్ను కట్టేవారు ఎంతమంది ఉన్నారో చంద్రబాబుకు తెలుసా? అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. రాష్ట్రంలో 8.6 లక్షల మంది ఇన్‌కంట్యాక్స్ కడుతున్నారు. ఆయన చెప్పిన ప్రకారం.. ఈ 1.48 కోట్ల మంది కుటుంబాలను 8.6 లక్షల మందికి అప్పగించాలి కదా? ఇన్ని రకాలుగా మోసాలు చేస్తాడు చంద్రబాబు. చివరకు చంద్రబాబు మీటింగ్‌ల నుంచి ప్రజలు వెళ్లిపోతున్నారు. చంద్రబాబుకు అన్నీ తెలుసు.. కానీ, కావాలనే మోసం చేస్తాడు. సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ గురించి అడిగితే రాష్ట్రం అప్పుల పాలు అంటాడు అంటూ ఎద్దేవా చేశారు. ప్రజలకు సమస్యలు వస్తే వాటి పరిష్కారంకోసం తపించే ప్రభుత్వం రావాలని ప్రజలు మళ్లీ కోరుకుంటున్నారని తెలిపారు.. మాటచెప్తే.. ఆ మాటమీద నిలబడే ప్రభుత్వంకోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని తెలిపారు.. ఇక, మిమ్మల్ని చూస్తుంటే చాలా గర్వంగా ఉందని స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధుల సమావేశంలో వ్యాఖ్యానించారు.. రాజకీయాల్లో విలువలు, విశ్వసనీయత ఉండాలని నమ్మే వ్యక్తిని.. నేను అలాగే ఉంటాను, పార్టీకూడా అలాగే ఉండాలని ప్రతిక్షణం ఆశిస్తున్నాను అన్నారు. ఉప ఎన్నికల్లో మీరు చూసిన తెగువకు, ధైర్యానికి హాట్సాఫ్.. మరో 50 చోట్ల ఎన్నికలు జరిగితే, 39 స్థానాలు వైయస్సార్‌సీపీ గెలిచింది.. కార్యకర్తలు తెగింపు చూపారు. తెలుగుదేశం పార్టీకి ఈ స్థానాల్లో ఎక్కడా గెలిచే నంబర్లు లేవు... వారికి సంఖ్యాబలం లేనే లేదు. కానీ, భయాందోళనల మధ్య ఎన్నికలు నిర్వహించాలనుకుంది. పోలీసులతో భయపెట్టి, బెదిరించారు. ఇన్ని సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్నానని చెప్పుకుంటున్న చంద్రబాబుకి బుద్ధిలేదు అని విమర్శలు చేశారు. వాస్తవంగా ఈ ఎన్నికలను టీడీపీ వదిలేయాలి. కానీ, అధికార అహంకారంతో ఈ ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని చూశారు. నిజం ఇది ధర్మమేనా? న్యాయమేనా? అని ప్రశ్నించారు.. చంద్రబాబు అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తోంది. ఈ 11 నెలల కాలంలో ఎక్కడా ఒక నాయకుడిలా చంద్రబాబు వ్యవహరించలేదు. ప్రజలకిచ్చిన హామీల విషయంలో మోసం చేశారు. 143 హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెట్టారు. చంద్రబాబు పాలనలో అబద్ధాలు, మోసాలే కనిపిస్తున్నాయని దుయ్యబట్టారు.వైయస్సార్‌సీపీ పాలనలో ఏదో ఒక బటన్ నొక్కేవాళ్లం.. ఏదోరూపంలో ప్రతి కుటుంబానికీ మంచి జరిగింది అన్నారు జగన్.. ఇప్పుడు ప్రజల్లోకి కార్యకర్తలను పంపే పరిస్థితి చంద్రబాబుకు లేదు. తిరుపతి మున్సిపల్ ఉప ఎన్నికల్లో జరిగిన అక్రమాలను ప్రజలంతా చూశారు. విశాఖపట్నంలో కూడా అవిశ్వాస తీర్మానం పెట్టి, అక్కడ అక్రమాలు చేస్తున్నారు. మన కార్పొరేటర్లను కాపాడుకునే ప్రయత్నం మనవాళ్లు చేశారు. 40 వ వార్డు కార్పొరేటర్ ఇంటికి వెళ్లి.. ఆయన భార్యను భయపెట్టే ప్రయత్నం పోలీసులు చేశారు. రామగిరిలో 10 ఎంపీటీ-సీల్లో 9కి వైయస్సార్‌సీపీవే. కానీ అక్కడ ఎన్నిక జరగనీయకుండా అడ్డుకుంటున్నారు. భద్రత పేరుతో పోలీసులు తీసుకెళ్లి.. దారి మళ్లించి, స్వయంగా ఎస్సై.. ఎంపీటీ-సీలను కిడ్నాప్‌చేసే పరిస్థితి. అప్పటికీ వినకపోతే, ఏకంగా మండల కార్యాలయంలో నిర్బంధించి బైండోవర్ చేశారు. అంతటితో ఆగకుండా లింగమయ్య అనే బీసీ నాయకుడ్ని చంపేశారు. ప్రతి నియోజకవర్గంలో చంద్రబాబు ఇలాంటి దారుణాలు చేయిస్తున్నారు. ప్రభుత్వం అంటే ఇలాంటి పాలన చేస్తుందా?చంద్రబాబు సొంత నియోజకవర్గంలో 16కు 16 ఎంపీటీ-సీలు మనవాళ్లే. ఆరుగుర్ని ప్రలోభపెట్టి.. తీసుకెళ్లిపోయాడు. 9 మంది వైయస్సార్‌సీపీతోనే ఉన్నారు. వారిని ఎన్నికల కేంద్రానికి వెళ్లనీయకుండా పోలీసులు, టీ-డీపీ వాళ్లు అడ్డుకున్నారు. కోరం లేకపోయినా.. గెలిచామని డిక్లేర్ చేయించుకున్నారని ఆరోపించారు.. రాష్ట్రానికి సీఎం, కుప్పంకు ఎమ్మెల్యే చంద్రబాబే.. అయినా సరే.. ఒక చిన్నపదవికోసం ఇన్ని దారుణాలు చేశారు అని మండిపడ్డారు జగన్.. ఈ ఎన్నికల్లో నా చెల్లెమ్మలు, నా అక్కలు మరింత గట్టిగా నిలబడ్డారు. దీనికి నేను గర్వపడుతున్నాను. ఇలాంటి ఘటనలు జరుగుతున్న పార్టీ ప్రజాప్రతినిధులు గట్టిగా నిలబడి స్ఫూర్తిని చూపించారు. వీరు చూపించిన స్ఫూర్తి చిరస్థాయిగా ఉంటు-ంది. కష్టకాలంలో పార్టీ పట్ల మీరు చూపించిన నిబద్ధతకు మీ జగన్ ఎప్పుడూ రుణపడి ఉంటాడు. రాబోయే రోజులు మనవి.. కళ్లు మూసుకుంటే మూడేళ్లు గడిచిపోతాయి. వైయస్సార్‌సీపీ అఖండ మెజార్టీతో గెలుస్తుంది. ఈసారి కార్యకర్తలకోసం కచ్చితంగా పార్టీ నిలబడుతుంది. కోవిడ్ కారణంగా నేను కార్యకర్తలకు చేయాల్సినంత చేయలేకపోవచ్చు. జగన్ 2.క్ష దీనికి భిన్నంగా ఉంటుంది. కార్యకర్తలకోసం గట్టిగా నిలబడతాను అని హామీ ఇచ్చారు.

## విశాఖలో ప్రేమోన్మాది దాడిలో తల్లి మృతి

(మొదటి పేజీ తరువాయి)

చేశాడు. ఈ ఘటనలో తల్లి మృతి చెందగా.. కుమార్తెకు తీవ్రగాయాలయ్యాయి. ప్రేమను నిరాకరించిందనే కోపంతో మధురవాడ స్వయంకృషి నగర్‌లో బుధవారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో యువతితో పాటు, ఆమె తల్లిపై ఓ వ్యక్తి కత్తితో అతి కిరాతకంగా దాడి చేసి పరారయ్యాడు. ఈ ఘటనలో తల్లి లక్ష్మి మృతిచెందారు. యువతి దివ్యకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే ఆమెను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. దాడి చేసిన యువకుడు నవీన్‌గా తెలుస్తోంది. బాధితురాలు డిగ్రీ చదువుకొని ఇంటి దగ్గర ఖాళీగా ఉందని సమాచారం. విషయం తెలిసిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని లక్ష్మి మృతదేహాన్ని ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రేమ పేరుతో యువతిని నవీన్ అనే వ్యక్తి కొంత కాలంగా వేధింపులకు గురిచేశాడు. అయితే ప్రేమను నిరాకరించడంతో ఆమెను హత్య చేయాలని నిర్ణయించాడు. వెంటనే యువతి ఇంటికి వెళ్లిన యువకుడు కత్తితో యువతితో పాటు ఆమె తల్లిపైనా దాడికి తెగబడ్డాడు. తీవ్రంగా గాయపడిన తల్లి లక్ష్మి అక్కడికక్కడే మృతి చెందగా.. యువతి తీవ్రంగా గాయపడింది. ప్రస్తుతం యువతి.. గాయత్రి ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. 48 గంటలు గడిస్తే గాని ఆమె పరిస్థితి ఎలా ఉంది అనేది చెప్పలేమని వైద్యులు చెప్పారు. అయితే ఈ ఘటనలో యువతి కూడా మరణించినట్లు వార్తలు రావడంతో దీనిపై ఏసీపీ అప్పలరాజు మాట్లాడుతూ.. యువతికి చికిత్స జరుగుతోందని చెప్పారు. అలాగే విషయం తెలిసిన వెంటనే పోలీసులు ఘటనాస్థలికి వెళ్లగా.. అప్పటికే నిందితుడు అక్కడి నుంచి పరారయ్యాడు. నగర పోలీస్ కమిషనర్ శంకబ్రత బాగ్చి, డీసీపీ ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. తల్లీకూతుళ్లపై ప్రేమోన్మాది దాడితో స్వయంకృషి నగర్‌లో ఒక్కసారిగా అలజడి నెలకొంది. మరోవైపు మధురవాడ ప్రేమోన్మాది ఘటనపై హోంమంత్రి వంగలపూడి అనిత స్పందించారు. విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంకబ్రత బాగ్చీతో ఫోన్‌లో మాట్లాడారు. బాధితురాలు దివ్య ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. దివ్యకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. అలాగే ప్రేమోన్మాదిని త్వరగా గాలించి పట్టుకుని కఠినంగా శిక్షించాలని పోలీసులకు ఆదేశాలు జారీ చేశారు. దివ్య తల్లి లక్ష్మి మృతిపై హోంమంత్రి అనిత దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. దర్యాప్తులో భాగంగా బృందాలుగా ఏర్పడిన పోలీసులు నవీన్ కోసం గాలింపు చేపట్టారు. నిందితుడిని శ్రీకాకుళం సమీపంలో అదుపులోకి తీసుకొని విశాఖ తరలిస్తున్నట్టు సీపీ శంఖబ్రత బాగ్చీ తెలిపారు. ఘటన జరిగిన కొన్ని గంటల్లోనే నిందితుడిని పోలీసులు పట్టుకున్నారు. ప్రేమోన్మాది ఘాతుకంపై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత యువతికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించారు.

## కొడాలి నానికి బైపాస్ సర్జరీ

**- ఆరోగ్యం నిలకడగానే ఉందన్న వైద్యులు**



**ముంబై,ఏప్రిల్ 02** గత కొద్దిరోజుల నుంచి గుండె సంబంధిత సమస్యతో బాధపడుతున్న మాజీ మంత్రి, వైసీపీ నేత కొడాలి నానికి గుడె ఆపరేషన్ జరిగింది. ఆయన గుండె ఆపరేషన్ చేయించు కోవడానికి ముంబైకి వెళ్లారు. ముంబైలోని ఏషియన్ హార్ట్ కేర్ సెంటర్‌లో చేరారు. అక్కడి వైద్యులు తాజాగా కొడాలి నానికి బైపాస్ సర్జరీ చేశారు. సర్జరీ విజయవంతం అయింది. ప్రస్తుతం ఆయన వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారు. మరికొన్ని రోజుల్లో డిశ్చార్జ్ అయ్యే అవకాశం ఉంది. కొద్దిరోజుల క్రితం కొడాలి నాని తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. దీంతో హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేరారు. ఆయన్ను పరీక్షించిన వైద్యులు గుండెకు సంబంధించిన సమస్య వచ్చినట్లు- గుర్తించారు. ఆయన గుండెల్లో మూడు వాల్వ్ పూడుకు పోయినట్లు- తెలుస్తోంది. గత ఐదు రోజుల నుంచి ఆయన అక్కడే చికిత్స పొందుతున్నారు. తాజాగా, కొడాలి నానిని హైదరాబాద్ నుంచి ముంబై తీసుకెళ్లారు. ప్రత్యేక విమానంలో ముగ్గురు డాక్టర్ల పర్యవేక్షణలో ముంబై తీసుకెళ్లారు.అక్కడి ఏషియన్ హార్ట్ కేర్ సెంటర్‌లో సర్జరీ జరిగింది. అయితే, ఆయనకు గుండె సంబంధిత సమస్యలతో పాటు- మరికొన్ని వ్యాధులు కూడా ఉన్నట్లు సమాచారం.





# దశాబ్దాల సమస్యకు 10నెలల్లో పరిష్కారం చూపిన లోకేష్!

**మొదటి విడతలో ప్రభుత్వస్థలాల్లో నివసిస్తున్న 3వేలమందికి శాశ్వత పట్టాలు**
**గతంలో ఇళ్లపైకి పొక్లయినర్లను పంపిన నాటి ప్రజాప్రతినిధి**
**లోకేష్ సాయాన్ని జీవితాంతం మర్చిపోమంటున్న లబ్ధిదారులు**
**ఏప్రిల్ 3 న ఉదయం 10.59 గంటలకు ఉండవల్లిలో తొలి పట్టా అందజేయనున్న మంత్రి నారా లోకేష్**





**అక్షర విజేత ప్రతినిధి మంగళగిరి:**ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చి, గెలిచిన తర్వాత అయిదేళ్లు అడ్రస్ లేకుండా వెళ్లిపోయిన ప్రజాప్రతినిధులను ఇప్పటివరకు చూశాం. ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన మరుసటిరోజు నుంచే నియోజకవర్గ ప్రజల కోసం అహర్నిశలు శ్రమిస్తున్న నేతను ఇప్పుడే చూస్తున్నాం. దశాబ్దాలుగా మంగళగిరి నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న ఒక జఠిల సమస్యకు 10నెలల్లోనే పరిష్కారం చూపారు రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి, మంగళగిరి శాసనసభ్యులు నారా లోకేష్. తాను మాటల మనిషిని కాదని, చేతల్లో తానేమిటో చూపించారు. తొలివిడతలో 3వేలమందికి శాశ్వత హక్కు పత్రాలను అందించబోతున్నారు. మంగళగిరి నియోజకవర్గంలో వేలాదిమంది ప్రజలు దశాబ్దాలుగా ప్రభుత్వ స్థలాల్లో చిన్న ఇళ్లు నిర్మించుకొని నివాసం ఉంటున్నారు. వీరంతా రెక్కాడితేగానీ డొక్కాడని పేద కుటుంబాలకు చెందినవారు. కాయకష్టం చేసుకుని ఇళ్లు నిర్మించుకున్నప్పటికీ పట్టాలు లేకపోవడంతో వారికి ఎటువంటి అధికారిక హక్కులు లేవు. తమకు పట్టాలు ఇప్పించాలని ఏళ్లతరబడి ప్రజాప్రతినిధుల చుట్టూ తిరిగినా పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. ఎన్నికల సమయంలో ప్రజలు తాము ఎదుర్కొంటున్న సమస్యను యువనేత లోకేష్ దృష్టికి తెచ్చారు. తాము ఉంటున్న స్థలాలకు శాశ్వత హక్కు కల్పించాలని విన్నవించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే సమస్యకు పరిష్కారం చూపుతానని ఆనాడు హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మరుక్షణం నుంచే ఇచ్చిన హామీ అమలు కోసం మంత్రి లోకేష్ కార్యాచరణ ప్రారంభించారు.

**సమస్య పరిష్కారానికి లోకేష్ నిరంతర చర్చలు**

గత పదినెలలుగా అటవీ, రెవిన్యూ, ఇరిగేషన్, రైల్వే శాఖల అధికారులతో మంత్రి లోకేష్ నిరంతరం చర్చలు జరిపారు. ఢిల్లీ పర్యటనకు వెళ్లినపుడు సైతం రైల్వేశాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్, ఇతర రైల్వే అధికారులతో మాట్లాడి తమ నియోజకవర్గంలో నిరుపయోగంగా ఉన్న రైల్వేభూములను పేదలకు ఇవ్వాల్సిందిగా పదేపదే విజ్ఞాపనలు చేస్తూ వచ్చారు. ఇతర శాఖల నిబంధనల మేరకు భూమికి భూమి ఇస్తామని,పేదలు దీర్ఘకాలంగా నివసిస్తున్న స్థలాలను వారికి ఇవ్వాలని ఉత్తరప్రత్యుత్తరాలు జరిపారు. మంత్రి లోకేష్ చొరవతో దీర్ఘకాలంగా పేదలు ఎదుర్కొంటున్న మొండి సమస్యకు తొలిదశ పరిష్కారం లభించింది. ఏప్రిల్ 3 న మొదటి పట్టాను ఉండవల్లి గ్రామంలో ఉదయం 10.59 గంటలకు అందజేయనున్నారు.నారా లోకేష్ స్వయంగా లబ్ధిదారుల నివాసానికి వెళ్లి పట్టా అందజేసి మన ఇల్లు - మన లోకేష్ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. ఏప్రిల్ 4 తేదీ నుండి మంగళగిరి డాన్ బాస్కో స్కూల్ ను అనుకోని ఉన్న ఖాళీ స్థలంలో ఏర్పాటు చేస్తున్న వేదిక పై లబ్ధిదారులకు నారా లోకేష్ ఇల్ల పట్టాలు అందజేయనున్నారు. ఏప్రిల్ 4 న యర్రబాలెం, నీరుకొండ, కాజా గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు నారా లోకేష్ ఇల్ల పట్టాలు అందజేయనున్నారు. ఏప్రిల్7 న పెనుమాక, ఉండవల్లి, ఇప్పటం, కొలనుకొండ, పద్మశాలి బజార్ ప్రాంతాల కు చెందిన లబ్దిదారులకు పట్టాలు అందజేస్తారు, ఏప్రిల్ 8 న రత్నాల చెరువు, మహానాడు-2 కు చెందిన లబ్దిదారులకు పట్టాలు అందజేస్తారు, ఏప్రిల్ 11న సీతానగరం, సలాం సెంటర్, డ్రైవర్స్ కాలనీకు చెందిన లబ్దిదారులకు, ఏప్రిల్ 12 న మహానాడు-1, ఉండవల్లి సెంటర్ ప్రాంతాలకు చెందిన లబ్ధిదారులకు లోకేష్ పట్టాలు అందజేయనున్నారు.గతంలో ఎప్పుడు ఎవరి ఇళ్లపైకి పొక్లయినర్లు పంపుతారో తెలియక తీవ్ర భయాందోళనలతో బిక్కుబిక్కుమంటూ కాలం గడిపిన మంగళగిరి ప్రజలు ఇప్పుడు స్వేచ్ఛావాయువులు పీల్చుకుంటున్నారు. దీర్ఘకాలిక మొండి సమస్యకు పరిష్కారం చూపడమేగాక శాశ్వత హక్కు సైతం కల్పిస్తుండటంతో ఆనందంతో పొంగిపోతున్నారు. తమకోసం ప్రత్యేక శ్రద్ధవహిస్తున్న లోకేష్ తమ శాసనసభ్యుడిగా రావడం అదృష్టంగా భావిస్తున్నారు.

**లోకేష్ సాయాన్ని జీవితాంతం గుర్తుంచుకుంటాం**
**రాజమండ్రి గోవిందు, అమరారెడ్డి నగర్, ఉండవల్లి.**

రాజమండ్రి గోవిందు, సీతామహాలక్ష్మి అనే దంపతులు ఇద్దరు బిడ్డలతో ఉండవల్లిలో నివాసం ఉంటున్నారు. 15ఏళ్ల క్రితం ఉండవల్లి అమరారెడ్డి నగర్ లోని కొండ పోరంబోకు స్థలంలో వారు ఇల్లు నిర్మించుకుని ఉంటున్నారు. రజక కులానికి చెందిన గోవిందు డ్రైవర్ గా పనిచేస్తుండగా, భార్య సీతామహాలక్ష్మి బట్టలు ఉతకడం, ఇస్త్రీ పనిచేసి బిడ్డలను పోషించుకుంటూ జీవనం సాగిస్తున్నారు. తాము ఉంటున్న స్థలానికి పట్టా ఇప్పించాలని గతంలో వారు ఎందరో ప్రజాప్రతినిధుల చుట్టూ తిరిగినా ప్రయోజనం లేకుండా పోయింది. మంత్రి లోకేష్ గురువారం (3-4-2025) గోవిందు, సీతామహాలక్ష్మిల ఇంటికి వెళ్లి వారికి శాశ్వత హక్కు పత్రం అందించనున్నారు. విషయం తెలుసుకున్న గోవిందు కుటుంబం ఆనందంతో పొంగిపోతోంది. రాజమండ్రి గోవిందు మాట్లాడుతూ లోకేష్ చేస్తున్న ఈ సాయాన్ని మేం జీవితంలో మర్చిపోలేం. ఏళ్లతరబడి మేం ఎదుర్కొంటున్న కష్టాన్ని గుర్తించి కుటుంబసభ్యుడి మాదిరిగా సమస్య పరిష్కరించి, మేం ఉంటున్న స్థలంపై హక్కుకల్పిస్తున్నారు. ఆయనకు జీవితాంతం రుణపడి ఉంటాం. గతంలో ఎంతమంది చుట్టూ తిరిగినా పట్టించుకోలేదని చెప్పారు.

# ప్రజల్ని ఏప్రిల్ ఫూల్ చేసిన చంద్రబాబు

**ప్రతినెలా పెన్షన్ల పంపిణీ పేరుతో ఆర్భాటపు ప్రచారం**
**పదినెలల్లో 3 లక్షల పెన్షన్లు కట్ చేశారు**
**కూటమి పాలనపై మాజీ మంత్రి ఆర్కే రోజా ఫైర్**
**తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన మాజీ మంత్రి రోజా**
**అన్ని వర్గాలను నమ్మించి దారుణంగా మోసం చేస్తున్న చంద్రబాబు**
**హామీల అమలు చేతకానప్పుడు సీఎం పదవి నుంచి దిగిపోవాలి**
**చంద్రబాబు పాలనపై ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత డైవర్ట్ చేసేందుకే వైయస్సార్సీపీ నాయకుల మీద అక్రమ కేసులు**
**మాజీ మంత్రి ఆర్కే రోజా ఆగ్రహం**
**రాష్ట్రంలో మహిళలకు భద్రత కరువు**
**మహిళలపై దాడుల జరుగుతున్నా పట్టించుకోవడం లేదు**
**పోలీసులు కూటమి కార్యకర్తల్లా వ్యవహరిస్తున్నారు**
**చట్టాలను ఉల్లంఘించిన వారంతా భవిష్యత్తులో మూల్యం చెల్లించుకోక తప్పదు**
**ప్రభుత్వాన్ని హెచ్చరించిన ఆర్కే రోజా**

**అక్షర విజేత ప్రతినిధి తాడేపల్లి:**నమ్మించి మోసం చేయడంలో ఆరితేరిన చంద్రబాబు రాష్ట్ర ప్రజలను ఏప్రిల్ ఫూల్ చేశారని మాజీ మంత్రి ఆర్కే రోజా మండిపడ్డారు. తాడేపల్లి వైయస్ఆర్ సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఏ రాష్ట్రంలో ఏ ముఖ్యమంత్రయినా ఒక పథకాన్ని ఒక్కసారే ప్రారంభిస్తారు,కానీ మన రాష్ట్రంలో చంద్రబాబు ప్రతినెలా పెన్షన్ల ప్రారంభం అంటూ ప్రచార యావతో వెంపర్లాడుతున్నారని ధ్వజమెత్తారు. నిజంగా పండుటాకుల పట్ల అంత ప్రేమ ఉంటే, కూటమి ప్రభుత్వం వచ్చిన ఈ పదినెలల్లోనే దుర్మార్గంగా మూడు లక్షల పెన్షన్లను ఎందుకు తొలగించారో చంద్రబాబు స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ఇంకా ఆమె ఏమన్నారంటే చంద్రబాబు ఈ పదినెలల్లో ఎన్నికల హామీల్లో ఒక్క పెన్షన్లు మినహా ఏ ఒక్క హామీని అమలు చేయలేదు. దీనిపై ప్రజల్లో రగుతున్న అసంతృప్తి నుంచి వారి దృష్టి మళ్లించేందుకు ప్రతినెలా పెన్షన్ల పంపిణీని చంద్రబాబు ప్రారంభిస్తున్నారు. ఈ సందర్భంగా వృద్ధుల పట్ల ఎంతో మానవత్వంతో వ్యవహరిస్తున్నాను అని గొప్పగా ప్రచారం చేసుకుంటున్నారు. తాజాగా ఈ కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ వైయస్ జగన్ నొక్కిన బటన్లన్నీ మేమిచ్చే పింఛన్లంతే అంటూ కనీస అవగాహన లేకుండా వ్యాఖ్యలు చేశారు. ఆయన మాట్లాడుతుంటే అంతే నిస్సిగ్గుగా ఆయన్ను మోసే ఎల్లో మీడియా దానిని అచ్చేసి ఆనందిస్తోంది. గతంలో 2014-19 మధ్య చంద్రబాబు సీఎంగా ఉండగా కేవలం 39 లక్షల మందికి మాత్రమే పింఛన్లు ఇచ్చాడు. జగన్ సీఎం అయ్యాక పింఛన్లను రూ.3వేలకు పెంచుకుంటూ పోతూ 2019-24 మధ్య 66,34,742 మందికి పింఛన్లు పంపిణీ చేశారు. అంటే ఈ 27 లక్షల మందిని అయిదేళ్లపాటు చంద్రబాబు మోసం చేసినట్టే కదా. మళ్లీ ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దాదాపు 3 లక్షల పింఛన్లకు కోత విధించి 63.59 లక్షల మందికి మాత్రమే పింఛన్లు అందజేస్తున్నారు. ఇదీ చంద్రబాబు నిజస్వరూపం. ఎన్నికల హామీలన్నీ పక్కన పడేసి ఒకేఒక్క పింఛన్ల పథకం అమలు చేస్తూ జగన్ నొక్కిన బటన్లు అన్నింటికీ ఇదే సమానమని చెప్పడం ప్రజలను ఏప్రిల్ ఫూల్ చేయడమే.

**- అన్నివర్గాలను నమ్మించి మోసం**

వైయస్ జగన్ సీఎంగా రాష్ట్ర ప్రజల సంక్షేమానికి కేవలం డీబీటీ రూపంలోనే రూ. 2.72 లక్షల కోట్లు నేరుగా లబ్ధిదారుల అకౌంట్లలో జమ చేయడం జరిగింది. కానీ చంద్రబాబు కేవలం రూ. వెయ్యి పింఛన్ పెంచి ఇవ్వడమే అన్ని పథకాలకు సమానం అని చెప్పుకోవడం ప్రజలను ఫూల్స్ చేసి వెన్నుపోటు పొడవడమే. అధికారంలోకి రాకముందు సూపర్ సిక్స్ అమలు చేస్తామని చెప్పి నమ్మించి ఓటేయించుకుని పట్టించుకోకుండా మోసం చేశాడు. ఉగాది రోజున వలంటీర్ల వేతనం రూ. 10 వేలకు పెంచుతానని హామీ ఇచ్చి తీరా అధికారంలోకి వచ్చాక వారికి ఉద్యోగాలే లేకుండా చేశాడు. వారి కుటుంబాలను రోడ్డున పడేశాడు. ఇంట్లో ఎంతమంది మహిళలుంటే అంతమందికి నెలకు రూ. 1500 ఇస్తానని చెప్పి మహిళలను, నెలకు రూ. 3వేలు నిరుద్యోగ భృతి ఇస్తానని నిరుద్యోగులను, ఎంతమంది పిల్లలుంటే అంతమందికి అమ్మకు వందనం ఇస్తానని చెప్పి పిల్లల తల్లులను, ఫ్రీబస్ పేరు చెప్పి మహిళలను.. ఇలా అన్ని వర్గాలతో ఓటేయించుకుని చంద్రబాబు ఫూల్స్ చేశాడు.

**- చేతకానప్పుడు దిగిపోవాలి**

ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పథకాలు అమలు చేయడం చాలా ఈజీ అనుకున్నానని ఇప్పుడు నా వల్ల కావడం లేదని చంద్రబాబే అంగీకరించాడు. తనకు చేతకానప్పుడు ముఖ్యమంత్రి పదవి నుంచి దిగిపోవాలి.జగన్‌ను కూర్చోబెడితే పథకాలను తూచ తప్పకుండా ఎలా అమలు చేయాలో చేసి చూపిస్తారు. చంద్రబాబుకి హామీలు అమలు చేయాలన్న చిత్తశుద్ధి,ప్రజలకు మేలు చేయాలన్న మనసు ఆయనకు లేదు. అధికారం కోసం ఎన్ని అబద్ధాలైనా చెబుతాడు.ఎవరి కాళ్లయినా పట్టుకుంటాడని మరోసారి రుజువైంది. ఎన్నికల సభల్లో నేను అప్పులు చేయను. సంపద సృష్టించి పేదలకు పంపిణీ చేస్తానని చంద్రబాబు పదే పదే చెప్పుకున్నాడు కానీ అధికారంలోకి వచ్చిన 10 నెలల్లోనే రూ.1. 52 లక్షల కోట్లు అప్పులు చేశాడు. ఇదేనా చంద్రబాబు సమర్థత? రాష్ట్రాన్ని ఇప్పటివరకు 17 మంది ముఖ్యమంత్రులు పాలిస్తే తొలి ఏడాదిలోనే ఇంత దారుణంగా అప్పులు చేసి ఇంత చెత్త పాలన అందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు తప్ప ఇంకెవరూ లేరు.ఇన్ని అప్పులు చేసినా ఎన్నికల హామీ ఒక్కటీ అమలు చేసిన పాపానపోలేదు.

**- అప్పులపై పదేపదే అబద్ధాలు**

జగన్ మీద నిందలు మోపడానికి మాత్రం రూ. 14 లక్షల కోట్లు అప్పులు చేశాడని పదేపదే అబద్ధాలు ప్రచారం చేశాడు. కానీ, అధికారంలోకి వచ్చాక మొన్నటి అసెంబ్లీలో రాష్ట్ర మొత్తం అప్పులు 5.39 లక్షల కోట్లని, అందులోనూ 2014-19 మధ్య చంద్రబాబు చేసిన అప్పులు తీసేస్తే జగన్ చేసిన అప్పులు రూ. 3.39 లక్షల కోట్లని ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ స్వయంగా సమాధానం ఇచ్చాడు. వాటిలో రూ. 2.75 లక్షల కోట్లు జగన్ హయాంలో సంక్షేమానికే ఖర్చు చేయడం జరిగింది. ఇవేకాకుండా నాడు-నేడు ద్వారా స్కూళ్లు, మెడికల్ కాలేజీల నిర్మాణం, పోర్టులు, 31 లక్షల ఇళ్ల నిర్మాణం, గ్రామాల్లో సచివాలయాలు, ఆర్బీకే సెంటర్లు.ఇవన్నీ చూస్తే ఆయన చేసిన అభివృద్ధి కళ్లముందే కనిపిస్తుంది.పచ్చ ఛానెళ్లు ఉన్నాయి కదా అని అబద్ధాలు నూరి ప్రజలకు వడ్డిస్తే, అదంతా నిజమేనని నమ్మి ఓటేసిన పాపానికి ప్రజలిప్పుడు తీవ్రంగా నష్టపోయామని తెలుసుకున్నారు ఎన్నికలకు ముందు లోకేష్ చేసిన కామెడీ పాదయాత్రలో పెట్రోల్ ధరలు, నిత్యవసర వస్తువుల ధరలు, విద్యుత్ చార్జీలు పెంచేది లేదని సెల్ఫీలు తీసుకుని చెప్పాడు. ఇప్పుడు ఈ పది నెలల పాలనతో ధరలు తగ్గించామని పెట్రోల్ బంకుల దగ్గర, విద్యుత్ సబ్ స్టేషన్ల దగ్గర, సెల్ఫీలు తీసుకుని చెప్పే దమ్ము ధైర్యం లోకేష్ కి ఉందా? పాల నుంచి పవర్ వరకు అన్ని ధరలు పెరిగిపోయి సామాన్యుడు బతకలేని పరిస్థితి తయారైంది.

**- కూటమి పాలనలో మహిళలకు రక్షణ లేదు**

కూటమి పాలనలో సంక్షేమం అభివృద్ధే కాదు.. మహిళలకు రాష్ట్రంలో రక్షణ కూడా లేదు. ప్రతి రోజూ 70 మంది మహిళలు, చిన్నారుల మీద దాడులు, అఘాయిత్యాలు, అత్యాచారాలు జరుగుతున్నాయని వారే అసెంబ్లీలో అంగీకరించారు. ఎంతోమందిపై అత్యాచారాలు జరిగినా బాధితులకు న్యాయం చేయడం లేదు. విచ్చలవిడిగా దొరుకుతున్న మద్యం, గంజాయి కారణంగా మహిళల మీద దాడులు జరుగుతున్నాయి. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో గంజాయిని పూర్తిగ నిర్మూలిస్తామని కూటమి ప్రభుత్వం చెప్పుకుంది. కానీ ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పంలో, హోంమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న విశాఖ ప్రాంతంలో ఎకరాలకు ఎకరాల్లో గంజాయి సాగు చేస్తున్నా పట్టించుకోకుండా చోద్యం చూస్తున్నారు. వీధివీధికి బెల్ట్ షాపులు ఏర్పాటు చేసి విచ్చలవిడిగా మద్యం విక్రయాలు చేయిస్తున్నారు. రాజమండ్రి కిమ్స్ ఆస్పత్రిలో ఏజీఎం దీపక్ అనే వ్యక్తి అంజలి అనే యువతిని లోబర్చుకుని వేధింపులకు గురిచేస్తే ఆమె మార్చి 23న ఆత్మహత్యాయత్నం చేసింది. ఈ కేసులో నిందితుడు, ఆస్పత్రి యాజమాన్యం తన సామాజిక వర్గం వారే కావడంతో ప్రభుత్వం వారిని కాపాడే ప్రయత్నం చేస్తోంది. విద్యార్థులు, మహిళా సంఘాలు, వైయస్సార్సీపీ ఆందోళన చేయకపోయుంటే కనీసం నిందితుడు దీపక్‌ను కూడా అరెస్ట్ చేసేవారే కాదు. కానీ ఈ ఆస్పత్రిలో సీసీ టీవీ ఫుటేజ్ ఇవ్వమని డిమాండ్ చేస్తుంటే పట్టించుకోవడం లేదు.

**- పోలీసులే రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేస్తున్నారు**

రాష్ట్రంలో పోలీసులు తెలుగుదేశం పార్టీ కార్యకర్తల్లా తయారయ్యారు. రెడ్ బుక్ రాజ్యాంగాన్ని పోలీసులే దగ్గరుండి అమలు చేస్తున్నారు. నిందితులను కాపాడేందుకు కేసులు డైవర్ట్ చేయడంలో పోలీసులే కీలకంగా వ్యవహరిస్తున్నారని చాలా కేసుల్లో రుజువైంది. ఎంపీపీ, కార్పొరేషన్ ఎన్నికల్లో టీడీపీని గెలిపించడానికి పోలీసులు చట్ట విరుద్ధంగా వ్యవహరించారు. పచ్చ చొక్కా తొడుక్కున్న అధికార పార్టీ నాయకుల్లా వ్యవహరించారు. చంద్రబాబు ఎల్లకాలం అధికారంలో ఉండడని పోలీసులు గుర్తుంచుకోవాలి. చట్టాలను ఉల్లంఘించి పనిచేస్తే భవిష్యత్తులో మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది. నేరస్తులకు అండగా నిలిచి పోలీస్ వ్యవస్థ మీద ప్రజల్లో ఉన్న నమ్మకాన్ని పోగొట్టుకోవద్దు. ఎంతసేపటికీ వైయ్యస్సార్సీపీ నాయకుల మీద అక్రమ కేసులు బనాయించి వేధించినంత మాత్రాన భయపడే ప్రసక్తే లేదు. ఇప్పటికే త్రిపురాంతకంలో ఎంపీటీసీ సృజన, యలమంచిలిలో ఎంపీటీసీ కంబాల సత్యశ్రీ, పుల్లలచెరువులో నాగేంద్రమ్మ లను టీడీపీ నాయకులు బెదిరించినా ఏమాత్రం బెదరకుండా వైయస్సార్సీపీ కోసం ఓటేసి పార్టీ మీద, జగన్ మీద ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు. ఈవీఎంల పుణ్యమా అని గెలిచారు కాబట్టే, హామీల విషయంలో కూటమి నాయకులు తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ప్రజల్ని మోసం చేసిన ఈ పార్టీలకు రాబోయే రోజుల్లో ప్రజలే బుద్ధి చెబుతారు.

**- తిరుమల అపవిత్రతపై పవన్ నోరెత్తరే?**

తిరుమలలో విచ్చలవిడిగా గంజాయి, మద్యం, బిర్యానీలు దొరుకుతున్నాయి. అరాచకశక్తులు స్వైరవిహారం చేస్తున్నాయి. తిరుమల పవిత్రత మంటగలసిపోతుంటే సనాతన ధర్మాన్ని కాపాడతానని బ్రాండ్ అంబాసిడర్‌గా చెప్పకునే పవన్ కళ్యాణ్ ఎక్కడికి పోయాడు. తిరుమల మెట్లు ఎందుకు కడగడం లేదు? ఆడబిడ్డకు అన్యాయం జరిగితే అక్కడ నేనున్నానని చెప్పిన ఈ పెద్ద మనిషి రాజమండ్రి బొల్లినేని కిమ్స్ ఆస్పత్రిలో అచేతనంగా పడి ఉన్న అంజలిక న్యాయం చేయడానికి ఎందుకు ముందుకు రావడం లేదు. అసెంబ్లీలో వెకిలి డ్రామాలకు పడిపడి నవ్వడానికి తీరిక ఒపిక ఉన్న పవన్ కళ్యాణ్‌కి, బాధితులకు న్యాయం చేయడానికి లేదా? బీజేపీకి భయపడే పవన్ కళ్యాణ్ ఇఫ్తార్ విందుకి కూడా వెళ్లలేదు. ఇలాంటి వ్యక్తి వక్ఫ్ సవరణ బిల్లుకి వ్యతిరేకంగా ఓటేస్తాడని నేను అనుకోవడం లేదు.

**- ఆడుదాం ఆంధ్రలో అవినీతి జరగలేదని ప్రభుత్వమే చెప్పింది**

ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తుంటే ఓర్వలేకపోతున్నారు. అక్రమ కేసులు బనాయించి ప్రశ్నించే గొంతులను నొక్కాలని చూస్తున్నారు. వీళ్లందరికీ రాబోయే రోజుల్లో ప్రజలే బుద్ధి చెబుతారు. వెకిలి నవ్వులు నవ్వే వారంతా రాబోయే రోజుల్లో అనుభవిస్తారు. ఆడుదాం ఆంధ్ర కార్యక్రమానికి నిధులన్నీ అన్ని జిల్లాలకు కలెక్టర్ల ద్వారా ఖర్చు చేయడం జరిగింది. దీనికి మంత్రిగా నాకు కానీ, శాప్ చైర్మన్ అయిన సిద్ధార్థ రెడ్డికి కానీ సంబంధం లేదు. ఇందులో ఏవైనా అవకతవకలు జరిగాయా అని అసెంబ్లీలో అడిగితే లేదని, ఏమైనా చర్యలు తీసుకుంటారా అని అడిగితే ప్రసక్తే లేదని వారే సమాధానం ఇచ్చారు. అవినీతి జరగలేదని వారే సమాధానం ఇచ్చి టీవీల్లో మాత్రం ఇష్టమొచ్చినట్టు మాట్లాడుతున్నారు. వైయస్సార్సీపీలో గట్టిగా మాట్లాడే వారిని అరెస్ట్ చేసి సంబరపడానేది వారి ఆశ.

## వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్‌ను కలిసిన చిత్తూరు ఐదో డివిజన్ వైఎస్సార్‌సీపీ ఇంఛార్జ్ మురళీధర్ రెడ్డి



**అక్షర విజేత ప్రతినిధి తాడేపలి:**చిత్తూరు జిల్లా కొంగరెడ్డిపల్లిలో తనపై దాడికి పాల్పడిన టీడీపీ నాయకుల సీసీ కెమెరా విజువల్స్ వైయస్ జగన్‌కు చూపిన మురళీధర్, సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టినందుకు చిత్తూరు టీడీపీ ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ అనుచరులు దాడిచేసి తీవ్రంగా గాయపరిచారని, ఎమ్మెల్యే అరాచకాలను వైయస్ జగన్‌కు వివరించిన మురళీధర్ రెడ్డి. మురళీ కుటుంబానికి న్యాయం జరిగేవరకూ పూర్తి అండగా ఉంటామని శ్రీ వైయస్ జగన్ హామీ, అవసరమైన పూర్తి న్యాయ సహాయం అందించనున్నట్లు వారికి భరోసా చిత్తూరు వైఎస్సా ర్‌సీపీ ఇంఛార్జ్ విజయానంద రెడ్డి ఆధ్వర్యంలో శ్రీ వైయస్ జగన్ ను కలిసిన మురళీధర్ రెడ్డి.

## వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్‌ను కలిసిన రాజమహేంద్రవరంలో ఆత్మహత్యాయత్నం చేసిన ఫార్మసీ విద్యార్థిని నల్లపు నాగ అంజలి తల్లిదండ్రులు



**అక్షర విజేత ప్రతినిధి తాడేపల్లి:**తమ కుమార్తె ఆత్మహత్యాయత్నానికి కారణమైన వారిని కఠినంగా శిక్షించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని వైయస్ జగన్‌ను కోరిన అంజలి తల్లిదండ్రులు అనంత లక్ష్మి, దుర్గారావు అంజలి కుటుంబానికి న్యాయం జరిగేవరకూ పూర్తి అండగా ఉంటా మని శ్రీ వైయస్ జగన్ హామీ, అవసరమైన పూర్తి న్యాయ సహాయం అందిం చనున్నట్లు వారికి భరోసా మాజీ ఎంపీ, వైఎస్సా ర్‌సీపీ అధికార ప్రతినిధి మార్గాని భరత్ రామ్ ఆధ్వర్యంలో శ్రీ వైయస్ జగన్ ను కలిసి తమ కుమార్తె పరిస్థితిని వివరించిన అంజలి తల్లిదండ్రులు, ఈ సందర్భంగా వైయస్ జగన్‌ను కలిసిన వైఎస్సార్సీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు,ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి,అధికార ప్రతినిధి శ్యామల

## ప్రజాదర్బార్ లో నియోజకవర్గ సమస్యలు తక్షణమే పరిష్కరిస్తానన్న ఎమ్మెల్యే బండారు



**అక్షర విజేత రావులపాలెం:**డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గంలో ప్రజలు సమస్యలను నేరుగా తమ దృష్టికి తేవాలని సమస్య పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు.రావులపాలెం క్యాంప్ కార్యాలయంలో వద్ద ఈరోజు ప్రజా దర్బార్ నిర్వహించారు. ప్రజలు నేరుగా వచ్చి తమ సమస్యలను విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు సమస్యలు తమ దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులు సంప్రదించి సమస్య పరిష్కరించే దిశగా ప్రయత్నాలు చేస్తామని ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. కూటమి ప్రభుత్వములో ప్రజా సమస్యలకే పెద్దపీట వేస్తున్నామని, ఎవరికి ఏ సమస్య వచ్చినా నిరభ్యంతరంగా వారి సమస్యలను తెలపవచ్చని తక్షణమే చర్యలకు ఆదేశాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని, సమస్యలు పరిష్కారం వెంటనే జరుగుతుందని తెలిపారు. సమస్యలు పరిష్కరించడంతో ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు ఈ ప్రజా దర్బార్ కు అధిక సంఖ్యలో ప్రజల వచ్చి సమస్యలపై వినతలు అందజేశారని ఎమ్మెల్యే సత్యానందరావు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, చిలువూరి సతీష్ రాజు,మెర్ల గోపాలం, కాస సాగర్, సాధనల శ్రీను కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులకు సబ్జిడీ పవర్ టిల్లర్ ల పంపిణీ



**అక్షర విజేత రావులపాలెం:**డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గంలో తెలుగుదేశం, జనసేన,భాజపా కూటమి ప్రభుత్వం రైతు నేస్త ప్రభుత్వమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు.రావులపాలెం క్యాంపు కార్యాలయం వద్ద లబ్దిదారులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా రావులపాలెం మండలం కొమరాజులంక గ్రామానికి చెందిన రైతు జక్కంపూడి సూర్యచంద్రరావు,పొడగట్లపల్లి గ్రామానికి చెందిన రైతు కలిగినీడి వెంకటేశ్వర రావు,దేవరపల్లి గ్రామానికి చెందిన రైతు విత్తనాల సత్యవతి,మట్టా రామాంజనేయు లు లకు సబ్జిడీ పై పవర్ టైలర్,పవర్ రీడర్ ను అందజేసినట్లు తెలిపారు.2 లక్షల 29 వేల 5 వందల రూపాయల పవర్ టిల్లర్ కు ప్రభుత్వం ఒక లక్ష రూపాయలు సబ్సిడీతో రైతులకు పంపిణీ చేసిందన్నారు.అలాగే 76 వేల 5 వందలు రూపాయలు ఉండే పవర్ రీడర్ ను 30 వేల రూపాయల సబ్సిడీ తో రైతుకు అందించినట్టు తెలిపారు.రైతులకు అండగా ఉండేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందని చెప్పారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అందులో భాగంగానే రైతుల కోసం అనేక పథకాలను అమలు చేస్తున్నామని ఎమ్మెల్యే సత్యానందరావు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ వ్యవసాయశాఖ అధికారులు,కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పల్లెలు దేశానికి పట్టుకొమ్మలు...

**మూడు గ్రామాల్లో రూ కోటి 90 లక్షలతో 12 సీసీ రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు, మాజీ ఎంపీ సీతారామలక్ష్మి...**



**అక్షరవిజేత,భీమవరం :**పల్లెలు దేశానికి పట్టుకొమ్మల ని, గ్రామాలు అభివృద్ధి చెంది తేనే దేశం అభివృద్ధి చెందు తుందని, ఇదే నినాదంతో కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తోందని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం మండలంలోని మూడు గ్రామాల్లో సుమారు రూ కోటి 90 లక్షలతో 12 సీసీ రోడ్లను బుధవారం ఎమ్మెల్యే అంజిబాబు,రాజ్యసభ మాజీ సభ్యురాలు తోట సీతారామలక్ష్మి ప్రారంభిం చారు. కొమరాడ గ్రామంలో రూ 91 లక్షల నిధులతో 5 సీసీ రోడ్లు, అనాకోడేరు గ్రామంలో రూ 39 లక్షలతో 5 సీసీ రోడ్లు, గొల్లవానితిప్ప గ్రామంలో రూ 60 లక్షలతో 2 సీసీ రోడ్లను మొత్తం రూ ఒక కోటి 90 లక్షల నిధులతో 12 సీసీ రోడ్లను ప్రారంభించారు. ఎమ్మెల్యే అంజి బాబు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న పనులు, సమస్యల పరిష్కారానికి శ్రీకారం చుట్టమని, గ్రామాల అభివృద్ధితో అసలైన పండుగ వాతావరణం తీసుకొచ్చమని అన్నారు. గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కీలక అడుగు వేసిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో రహదా రులపై గుప్పెడు మట్టెయినా వేయలేదని, ఎక్కడ చూసినా రహదారులు గోతులమయంతో దర్శనమిచ్చేవని,కూటమి ప్రభుత్వం 9 నెలల్లోనే అన్ని రోడ్ల పనులను పూర్తిచేసి ప్రారంభిం చుకుంటున్నామని అన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్ లు, ఎంపీటీసీలు, గ్రామ పెద్దలు,గ్రామస్తులు,కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీరమహిళలు పాల్గొన్నారు.



## ఫోటో-ఫీల్డ్ అసిస్టెంట్లు కమిషనర్‌ను కలిసిన దృశ్యం

**పిఆర్ అండ్ ఆర్డి కృష్ణతేజతో ఫీల్డ్ అసిస్టెంట్లు భేటీ**



**అక్షర విజేత, కొయ్యూరు :**పి ఆర్ అండ్ ఆర్ డి కమీషనర్ కృష్ణతేజ పుట్టినరోజు సందర్భంగా బుధవారం రాష్ట్ర ఫీల్డ్ అసిస్టెంట్ యూనియన్ నేతలు అమరావతిలో భేటీ అయ్యి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పి ఆర్ అండ్ ఆర్ డి కృష్ణతేజ స్వయంగా ఫీల్డ్ అసిస్టెంట్లు యొక్క సమస్యలను అడిగి తెలుసు కున్నారు.కష్టపడి పనిచేస్తే తప్పకుండా మంచి జరుగుతుందని ఫీల్డ్ అసిస్టెంట్ నేతలకు ఆయన భరోసా ఇచ్చారు. ఈ యొక్క కార్యక్రమంలో ఉపాధి హామీ రాష్ట్ర డైరెక్టర్ షణ్ముఖ, జాయింట్ కమిషనర్ జె. సునీత శివప్రసాద్, మరియు ఫీల్డ్ అసిస్టెంట్ల యూనియన్ రాష్ట్ర అధ్యక్షులుటి. సత్యనారాయణ, సహాయ కార్యదర్శి బల్లా ప్రసాద్,బర్రె నాగేశ్వరరావు,పున్నారావు, కె.ప్రసాద్, రామకృష్ణ,సూర్యనారాయణ గోవిందు నాయుడు, శంకర్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఫోటో- అంగన్వాడీ కార్యకర్తల ధ్వపత్రాలు పరిశీలిస్తున్న దృశ్యం

**అంగన్వాడీ కార్యకర్తల ఒరిజినల్ ధ్రువపత్రాల పరిశీలన**



**అక్షర విజేత, కొయ్యూరు :**ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బుధవారం కొయ్యూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడి కార్యకర్తల యొక్క సర్టిఫికెట్స్, విద్యార్హత, ఆర్డర్ కాపీ తదితర ఒరిజినల్ ధ్రువపత్రాలను పరిశీలించినట్టు సిడిపిఓ విజయకుమారి ఒక ప్రకటనలో తెలిపారు. కార్యకర్తల వారీగా అన్ని రకాల ధ్రువపత్రాలు క్షుణ్ణంగా పరిశీలించినట్టు వివరించారు. అటుపై అంగన్వాడీ కార్యకర్తలు అందరితో ప్రత్యేకంగా సమావేశమై బాలసంజీవని యాప్ గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## అగ్నికి ఆహుతవుతున్న కొండలు

**- మా జీడి మామిడి తోటలు కాలిపోతాయని ఆందోళన చెందుతున్న జీడి రైతులు**



**అక్షర విజేత కొయ్యూరు:** భానుడు తాపానికి మన్యంలో కొండలు ఎండయి అడవికి వెళ్ళిన కొందరు దూమపాన ప్రియులు ఆజాగ్రత్తతో !.మరి కొంత మంది అడవికి వెళ్లి పుల్లలు తెచ్చుకుంటారు.వాళ్లకి ఉన్న అలవాటు సుట్ట, బీడీలు త్రాగటం అగ్గి పుల్ల తీసి వెలిగించటంలో ఆ జాగ్రత్తతో !. అగ్నికి ఆహుతవుతున్నాయి ?. అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం రాజేంద్రపాలెం పంచాయితీ కొత్త వీధి సమీపంలో బుధవారం రోజు పెద్ద కొండమీద తరసు అడవి అగ్నికి ఆహుతవుతుంది. ఈ కొండకి ఆనుకొని దొడ్డవరం రాజేంద్రపాలెం గ్రామాలకు సంబంధించిన రైతులకు జీడి మామిడి తోటలో ఉండటంతో తోటలు కాలిపోతాయని జీడి మామిడి రైతులు ఆందోళన చెందుతున్నారు పట్టించుకొని సంబంధిత శాఖ అధికారులు అవగాహన కల్పించాలని జీడి మామిడి గిరిజన రైతులు కోరారు.

## ఆన్లైన్ శిక్షణ విద్యా ప్రగతికి దోహదపడుతుంది...



**అక్షరవిజేత,భీమవరం:** భీమవరం ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల కోడింగ్ క్లబ్ వీల్స్ డాట్ ఏఐ తో కలిసి మూడు నెలల పాటు ఫుల్ స్టాప్ డెవలప్మెంట్ కోర్స్ ఆన్లైన్లో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి మురళీకృష్ణంరాజు చెప్పారు. ఇందుకు సంబంధించిన పోస్టర్ను బుధవారం కళాశాల మేనేజ్మెంట్ మీటింగ్ హాల్ లో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం జగపతి రాజు విడుదల చేశారు. ఈ సందర్భంగా కోడింగ్ క్లబ్ కన్వీనర్ డేవిడ్ రాజు మాట్లాడుతూ విల్స్ డాట్ ఏ ఐ తో జరిగిన ఒప్పందంలో భాగంగా రెండు నెలల పాటు ఆన్లైన్లో శిక్షణ పొందటం, ఒక నెల ఇంటెన్షిప్ చేయడం జరుగుతుందన్నారు. ఈ ఈ కోర్స్ ఈనెల మూడో వారం నుండి ప్రారంభం అవుతుందని పేర్కొన్నారు. ఇందులో విద్యార్థులు శిక్షణ పొందేందుకు ముందుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రధానంగా పరిశ్రమకు చెందిన నిపుణులు, వాస్తవ ప్రపంచంలో జరుగుతున్న సాంకేతిక ప్రగతిని అందించడం జరుగుతుందన్నారు. కోర్సు పూర్తి చేసిన వారికి సర్టిఫికెట్లు కూడా అందించడం జరుగుతుందని డేవిడ్ రాజు వివరించారు.

## గురుకుల విద్యాలయాల్లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం



**అక్షర విజేత కోటనందూరు:**కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాల యాల్లో విద్యార్థుల ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల అయిందని తుని జగన్నాథగిరి గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సిహెచ్. హేమలత తెలిపారు. గురుకుల విద్యాలయాల్లో చేరేందుకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ఏప్రిల్ 25వ తేదీన ప్రవేశపరీక్ష నిర్వహిస్తారని ఆమె వివరించారు. జగన్నాదగిరి గురుకుల పాఠశాలలో 5వ తరగతిలో చేరేందుకు 80 సీట్లు,6, 7, 8 తరగతులలో మిగులు సీట్లకు ఏప్రిల్ 6 పొడిగించడం జరిగిందని ఆ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు.

## ప్రపంచ ఆటిజం అవగాహన దినోత్సవం...




**అక్షర విజేత కోటనందూరు:**కాకినాడ జిల్లా,తుని నియోజకవర్గం కోట నందూరు మండలం కోట నందూరు ఎంపీపీ మెయిన్ స్కూల్ నాన్ భవిత సెంటర్ నందు ప్రపంచ ఆటిజం అవగాహన దినోత్సవం కార్యక్రమం జరిగినది. ఈ కార్య క్రమానికి స్కూల్ ఇంచార్జీ ప్రధానోపాధ్యాయు రాలు పి జయమ్మ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ఐ ఈ ఆర్ పి లు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఏప్రిల్ 2న 'ప్రపంచ ఆటిజం అవగాహన దినోత్సవం' జరుపు కుంటున్నామనీ ఆటిజం రావడానికి గల ప్రధాన కారణాలు మరియు ఆటిజం యొక్క లక్షణాలు, ఆటిజం నుంచి చిన్నారులను బయటకు తీసుకొచ్చేందు కు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలియ చేశారు.శిశువు జన్మించాక ఏమైనా అనుమానిత లక్షణాలను గమనిస్తే డాక్టర్ను సంప్రదించాలి పిల్లలకి ఆటిజం ఉన్నట్లు నిర్ధారణ అయితే డాక్టర్ల సలహా మేరకు మందులు వాడటం, కౌన్సెలింగ్, శిక్షణ ద్వారా మానసిక పరిపక్వతను పెంచుకోవచ్చని. స్పెషల్ ఎడ్యుకేషన్, స్పీచ్ అండ్ లాంగ్వేజ్ థెరపీ, సైకలాజికల్ కౌన్సెలింగ్, ఫ్యామిలీ కౌన్సెలింగ్లతో మంచి ఫలితం ఉంటుందని తెలియచేశారు.తదుపరి విద్యార్థులచే ర్యాలీ మరియు కల్చరల్ యాక్టివిటీస్ జరిపించారు. ఈ కార్యక్రమం లో స్థానిక స్కూల్ ఉపాధ్యాయులు కె.వి.వి సత్యనారాయణ, డి.శివ, కె.రాజుబాబు, ఫిజియోథెరపిస్ట్ డా. సోమేశ్వరరావు,ఐ ఈ ఆర్ పిలు ఎమ్.నాగ గోవింద్, ఆర్.నారాయణ రావు, ఆయా, పిల్లలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# చేనేత వస్త్రాలు మన్నికలో నాణ్యతలో మేటి...

**భీమవరంలో చేనేత వస్త్ర ప్రదర్శనను ప్రారంభించిన కలెక్టర్, ఎమ్మెల్యే అంజిబాబు...**





**అక్షరవిజేత,భీమవరం :** చేనేత వస్త్రాలు మన్నికలో నాణ్యతలో మేటిగా ఉంటా యని ఆరోగ్యం అంతమైన చేనేత వస్త్రాలను అందరూ ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి కోరారు. మంగళవారం భీమవరం ఆనంద ఫంక్షన్ హాల్లో ఏర్పాటుచేసిన చేనేత వస్త్ర ప్రదర్శన ను జిల్లా కలెక్టర్ నాగరాణి, రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే అంజిబాబు ప్రారంభించారు. అన్ని స్టాల్స్ ను సందర్శించి వాటి తయారీ, మన్నిక, ప్రాంతం, ధర తదితర వివరాలను అడిగి తెలుసు కున్నారు.ఈ సందర్భంలో చేనేతదారులను ప్రోత్సహించేందుకు ఎమ్మెల్యే అంజిబాబు ఒక చీరను కొనుగోలు చేశారు. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ చేనేత వస్త్రాలు ధరించడం వల్ల హుందాతనంతో పాటు మంచి ఆరోగ్యం చేకూరుతుందన్నారు.ఈ ప్రదర్శన ఈనెల 6 వరకు ఉంటుందని, రాష్ట్రవ్యాప్తంగా 60 మంది చేనేత కార్మికులు తయారుచేసిన వస్త్రాలను ఈ ప్రదర్శనలో ఉంచడం జరిగిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 1,77,447 నేత కార్మికులు చేనేత పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్నారన్నారు.ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ జిల్లా ప్రజలు అన్ని ప్రాంతాల చేనేతలను ఒకే చోట పొందే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మన పురాతన సాంప్రదాయ చేనేత కళాకృతులను హస్తకళా ఉత్పత్తులను ప్రత్యక్షంగా నిలబెట్టడానికి కృషి చేస్తున్న చేనేత కార్మికులను ఆదుకోవాలని అన్నారు. రాష్ట్ర చేనేత జౌళి శాఖ జాయింట్ డైరెక్టర్ కె కన్నబాబు, జిల్లా చేనేత, జౌళి శాఖ అధికారి కె అప్పారావు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో పార్టీ కేంద్ర కార్యాలయంలో సమావేశమైన మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్సీపీ అధ్యక్షుడు శ్రీ వైయస్.జగన్.

**రాజకీయాలలో విలువలు, విశ్వసనీయత ఉండాలని గట్టిగా నమ్మిన వ్యక్తిని నేను పార్టీలో కూడా అలాగే ఉండాలని ఆశించాను**
**మిమ్మల్ని చూస్తుంటే గర్వంగా ఉంది.**
**మీరు చూపించిన తెగువ,స్ఫూర్తికి మీ అందరికీ హేట్సాఫ్.**
**ఇటీవల 57 చోట్ల ఉపఎన్నికలు జరిగితే 39 చోట్ల వైయస్సార్సీపీ గెలిచింది**
**వైయస్సార్సీపీ కార్యకర్తలు గొప్ప తెగింపుతో గెలిపించారు**
**కూటమి ప్రభుత్వ బెదిరింపులు, ప్రలోభాలకు తలొగ్గలేదు**
**పార్టీ స్థానిక సంస్థల ప్రతినిధులను ప్రశంసించిన మాజీ సీఎం వైయస్.జగన్.**
**కూటమి ప్రభుత్వానికి బుద్ధి, జ్ఞానం లేవు**
**సంఖ్యాబలం లేకపోయినా పోటీకి దిగారు అధికార పార్టీపై వైయస్.జగన్ ఫైర్.**





**అక్షర విజేత ప్రతినిధి తాడేపల్లి:**11 నెలల పాలనలో సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ గాలికెగిరిపోయాయి మేనిఫెస్టో హామీలు మోసాలుగా మిగిలాయి చంద్రబాబు ప్రతి అడుగులోనూ మోసం, అబద్దాలు కనిపిస్తున్నాయి విద్య, వైద్యం, ఆరోగ్య రంగాలను నాశనం చేశారు పారదర్శకతకు పాతరేశారు కూటమి పాలనపై ధ్వజమెత్తిన జగన్ ఉపఎన్నికల్లో అడుగడుగునా అధికార పార్టీ అరాచకాలు పోలీసుల అండతో అక్రమాలు మన పార్టీ ప్రజా ప్రతినిధుల ఇళ్లకు వచ్చి బెదిరింపులు విశాఖ, అనంతరపురం సహా పలుచోట్ల కేసులు ప్రమాదంలో ప్రజాస్వామ్యం చంద్రబాబు మోసాలు క్లైమాక్స్ కి చేరాయి అన్నీ తెలిసే ప్రజలను మోసం చేస్తున్నాడు హామీల గురించి అడిగితే అప్పులంటూ అబద్దాలు చెబుతున్నాడు మాజీ సీఎం వైయస్.జగన్ ఆక్షేపణ కష్ట సమయంలో కార్యకర్తలు చూపిన నిబద్ధతకు హేట్సాఫ్ మీ జగన్ మీకు ఎప్పుడూ రుణపడి ఉంటాడు రాబోయే రోజులు మనవే వైయస్సార్సీపీ అధికారంలోకి రావడం ఖాయం జగన్ 2.0లో కార్యకర్తలకు తోడుగా ఉంటాను మీకు మాట ఇస్తున్నాపార్టీ శ్రేణులకు శ్రీ వై యస్ జగన్ భరోసా మాట మీద నిలబడే పాలన కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారు తమ కోసం తపించే గుండె రావాలని కోరుకుంటున్నారు కార్యకర్తలకు వైయస్ జగన్ దిశా నిర్దేశం ఇవాళ మీ అందరినీ చూస్తుంటే చాలా గర్వంగా ఉంది. కారణం రాజకీయాలలో ఎప్పుడూ విలువలు, విశ్వసనీయత ఉండాలని చాలా గట్టిగా నమ్మిన వ్యక్తిని నేను. నేను అలాగే ఉంటాను. పార్టీ కూడా అలాగే ఉండాలని మొట్టమొదట నుంచి ఆశించాను. మీ అందరూ చూపించిన తెగువకు, స్ఫూర్తికి మీ అందరికీ హేట్సాఫ్.మొన్న జడ్పీ,ఎంపీపీ, వైస్ ఎంపీపీ, కో ఆప్షన్ సభ్యులు, ఉప సర్పంచ్ స్థానాలు కలిపి దాదాపు 57 చోట్ల ఉప ఎన్నికలు జరిగితే 7 చోట్ల అధికార పార్టీకి గెలిచే పరిస్థితి లేక ఎన్నికలు వాయిదా వేశారు.మరో 50 చోట్ల వాయిదా వేసే పరిస్థితి లేకపోవడంతో ఎన్నికలు జరిపారు. అలా నిర్వహించిన 50 స్థానాలకు గానూ... 39 చోట్ల వైయస్సార్సీపీ కార్యకర్తలు గొప్పగా తెగింపు చూపించి గెలిచారు. ఆశ్చర్యం కలిగించే విషయం ఏమిటంటే అసలు తెలుగుదేశం పార్టీకి ఎక్కడా కూడా కనీసం గెలవడానికి కావాల్సిన సంఖ్యాబలం లేదు. గెలవడానికి కావాల్సిన సంఖ్యాబలం లేకపోయినా సరే... ఈ మాదిరిగా మభ్యపెట్టి, భయపెట్టి, ఆందోళనకు గురిచేసి, ప్రలోభాలు పెట్టి.. ఏకంగా పోలీసులను వాడుకుని దౌర్జన్యాలు చేస్తూ ఎన్నికలు నిర్వహించారు. ఇన్నేళ్లు ముఖ్యమంత్రిగా చేశానని చెప్పుకునే చంద్రబాబుకు నిజంగా బుద్దీ జ్ఞానం రెండూ లేవు. ప్రజాస్వామ్యంలో మనకు బలం లేనప్పుడు ఎవరైనా పోటీ చేయకుండా హుందాగా వదిలేయాలి. కానీ చంద్రబాబు అలా చేయకుండా నేను ముఖ్యమంత్రిని, నా పార్టీ అధికారంలో ఉంది కాబట్టి.. నాకు బలం ఉన్నా లేకపోయినా ప్రతి పదవీ నాకే కావాలి, ఎవరినైనా నేను భయపెడతాను, కొడతాను, చంపుతాను, ప్రలోభపెడతాను అని అహంకారంతో వ్యవహరిస్తున్న తీరును మనం చూస్తున్నాం. ఇది ధర్మమేనా? న్యాయమేనా? అన్నది రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ ఆలోచన చేయాలి.చంద్రబాబు పాలనలోకి వచ్చి దాదాపు 11 నెలలు అవుతుంది. ఎక్కడైనా నాయకుడు అనేవాడు ఎలా ఉండాలంటే.. తాను చేసిన మంచి పనిని చూపించి.. నేను ఈ మంచి పని చేశాను అని ప్రజల దగ్గరకు ధైర్యంగా వచ్చి, చిరునవ్వుతో వారి ఆశీర్వాదం తీసుకునేటట్టు ఉండాలి. కానీ చంద్రబాబు పాలనలో సూపర్ సిక్స్.. సూపర్ సెవెన్ గాలికి ఎగిరిపోయాయి. మోసాలుగా మిగిలాయి. ఎన్నికల మేనిఫెస్టోలో 143 హామీలతో కూటమి పార్టీలు ప్రజలను మభ్యపెట్టి... ప్రతి ఇంటికి వాళ్ల కార్యకర్తలు పంపించి పాంప్లెట్లు పంచారు. ప్రతి ఒక్కరికీ చంద్రబాబు బాండ్లు పంపించాడని ప్రలోభపెట్టి.. ఎన్నికల్లో గెలిచారు. గెల్చిన తర్వాత చంద్రబాబు చెప్పిన సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ లు ఏమయ్యాయని ఎవరైనా అడగడానికి ధైర్యం చేస్తే.. ఆ స్వరం కూడా వినిపించకుండా చేయాలని తాపత్రపడుతున్నారు. అంతే తప్ప ఆ హామీలు నెరవేర్చాలని కాని, ప్రజలకిచ్చిన మాట నెరవేర్చాలని కానీ చంద్రబాబు అడుగుల్లో కనిపించడం లేదు. ప్రతి అడుగులోనూ మోసం, పాలనలో అబద్దాలే కనిపిస్తున్నాయి.సూపర్ సిక్స్ లు, సూపర్ సెవెన్ లు గాలికెగిరిపోయి.. మోసాలుగా కనిపిస్తున్నాయి. చివరకు చంద్రబాబు ప్రభుత్వం రాక మునుపు మీ జగన్ పాలనలో... వైయస్సార్సీపీ ప్రభుత్వం హయాంలో ప్రతి నెలా ఏదో ఒక బటన్ నొక్కే పరిస్థితి ఉండేది. ప్రతి ఒక్కరికీ ఏదో ఒక మేలు జరిగింది. నాలుగువేళ్లు నోట్లోకి పోయేయి. చంద్రబాబు వచ్చిన తర్వాత నాలుగు వేళ్లు నోట్లోకి పోవడం మాట అటుంచి.. ఉన్న ప్లేటును కూడా తీసేశాడు. ఇలాంటి పరిస్థితులలో ప్రజల్లోకి పోలేదు, కార్యకర్తలను పంపించి ప్రజలకు ఫలానా మంచి చేశామని చెప్పే పరిస్థితి లేదు.స్కూళ్లు నాశనం అయిపోయాయి. ఇంగ్లిషు మీడియం గాలికెగిరిపోయింది. నాడు నేడు పనులు ఆగిపోయాయి. టోఫెల్ క్లాసులు తీసేశారు. మూడో తరగతి నుంచి టోఫెల్ పీరియడ్ పెట్టి మన పిల్లలను గొప్పగా చదివించాలని ఆరాటపడే ఆలోచనలూ గాలికెగిరిపోయాయి. మూడో తరగతి నుంచి సబ్జెక్టు టీచర్ల కాన్సెప్ట్ లేదు. ఎనిమిదో తరగతి పిల్లలకు ప్రతి సంవత్సరం ట్యాబులు పంపిణీ ఆగిపో యింది.మరోవైపు వైద్యం పరిస్థితి అలాగే ఉంది. మామూలుగా ఆరోగ్యశ్రీకి నెలకు రూ.300 కోట్లు ఖర్చవుతుంది. 11 నెలలకు నెట్ వర్క్ ఆసుపత్రులకు రూ.3500 కోట్లు బకాయిలు పెట్టాడు. చివరకు ఆరోగ్యశ్రీ కింద నెట్ వర్క్ ఆసుపత్రుల్లో పేషెంట్లకు వైద్యం చేయడానికి సుముఖంగా లేని పరిస్థితులు కనిపిస్తు న్నాయి.104,108 అంబులెన్సులు గురించి చెప్పాల్సిన పనిలేదు .వ్యవసాయం గురించి అందరికీ తెలిసిందే. ఒక్క పంటకూ గిట్టుబాటు ధర లేదు. రైతన్న పూర్తిగా దళారులకు అమ్ముడు పోయి వ్యవసాయం చేయాల్సిన పరిస్థితి నెలకొంది. పెట్టుబడి సహాయం కింద జగన్ పీఎం కిసాన్ తో కలిపి రూ.13,500 ఇస్తున్నాడు. మేం వస్తే పీఎం కిసాన్ కాకుండా రూ.20 వేలు ఇస్తామని నమ్మబలికాడు. చంద్రబాబు వచ్చిన తర్వాత జగన్ ఇచ్చిన అమౌంట్ లేదు.బాబు ఇస్తామన్నది కూడా లేదు. మరో వైపు ఆర్బీకేలన్నీ నిర్వీర్యం అయిపోయాయి. ఉచిత పంటలబీమా పూర్తిగా ఎత్తివేశాడు. ఇన్ పుట్ సబ్సిటీ లేదు. రైతులకు పెట్టుబడి సాయం కింద డబ్బులు లేకపోగా.. వారు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేనిపరిస్థితుల్లో రాష్ట్రం ప్రయాణం చేస్తోంది. మరోవైపు వాలంటీర్ వ్యవస్థ లేదు. పారదర్శకత లేదు. స్కీములూ లేవు. ఉన్నదల్లా రెడ్ బుక్ రాజ్యాంగమే. విచ్చల విడిగా అవినీతి జరుగుతోంది. పోలీసులను అధికార పార్టీ కాపలాదారులుగా వాడుకుంటున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి. ప్రజాస్వామ్యాన్ని దారుణమైన పరిస్థితుల్లో నడిపిస్తున్నారు.తిరుపతి కార్పొరేషన్ లో 48 స్థానాలు మనం గెలిస్తే వాళ్లు ఒక్కటే గెలిచారు.అక్కడ ఈ మధ్య కాలంలో డిప్యూటీ మేయర్ ఎన్నికలు జరిగితే... మన కార్పొరేటర్లు ప్రయాణిస్తున్న బస్సును పోలీసులు అడ్డుకుని, కార్పొరేటర్లు, ఎమ్మెల్సీని పోలీసుల ఆధ్వర్యంలోనే కిడ్నాప్ చేశారు.ఇలా చేయడానికి సిగ్గు ఉండాలి.విశాఖపట్నంలో ఉన్న 98 స్థానాలకు 56 స్థానాలకు పైగా వైయస్సార్సీపీ గెలిచింది. ప్రజాస్వామ్యయుతంగా వైయస్సార్సీపీ మేయర్ ఉంటే, అక్కడా అవిశ్వాస తీర్మానం పెట్టారు. మన కార్పొరేటర్లను క్యాంపులోనికి తీసుకున్నాం. వారు క్యాంపులకు పోతే వాళ్ల ఇళ్లకు పోలీసులు వచ్చి.. మీ భర్తలు ఎక్కడున్నారో చెప్పకపోతే మిమ్మల్ని స్టేషన్ కి తీసుకుపోతామని బెదిరిస్తున్నారు. బుద్ధి, జ్ఞానం ఉన్నవాళ్లు ఎవరైనా పోలీసులను ఈ మాదిరిగా వాడుకుంటారా? అనంతం పురం జిల్లా రామగిరి మండలంలో పదికి తొమ్మిది స్థానాలు మనవి.వాళ్లు ఒక్కటే గెలిచారు. సంఖ్యాపరంగా చూస్తే మనమే గెలవాలి. కానీ అక్కడ ఎస్ ఐ పోలీసు ప్రొటెక్షన్ ఇచ్చినట్లు నమ్మించి...మన తొమ్మిది మంది ఎంపీటీసీలను ఆయనే కిడ్నాప్ చేశాడు. వీడియో కాల్ లో అక్కడ లోకల్ ఎమ్మెల్యేతో మాట్లాడిస్తున్నాడు. అయినా మన ఎంపీటీసీలు వినకపోవడంతో మండల కేంద్రంలో వీళ్ళను నిర్భంధించి బైండోవర్ కేసులు పెడుతున్నాడు. దీనిపై మన మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యే ధర్నా చేయాల్సిన పరిస్థితి వచ్చింది. అంతటితో ఆగకుండా ఆ మండలంలో భయం రావాలట... అందుకోసం లింగమయ్య అనే బీసీలీడర్‌ని హత్య చేశారు.పోలీసుల సమక్షంలో చంద్రబాబు నాయుడు గారు ప్రతి నియోజకవర్గంలో ఇలాంటి చర్యలు చేయిస్తున్నాడు.ఇదా ప్రజాస్వామ్యం.స్వయంగా చంద్రబాబు సొంత నియోజకవర్గంలోని రామకుప్పంలో 16కి 16ఎంపీటీసీ లు మనం గెలిచాం. అక్కడ ఎంపీపీ పోస్టు మనకి రాలేదు.6 మందిని ప్రలోభపెట్టగా..మిగిలిన వాళ్లు మనవాళ్లే. అక్కడ మన వాళ్లు ప్రయాణిస్తున్న బస్సును పోలీసులే అడ్డుకుని... కౌంటింగ్ దగ్గరకు పంపించకుండా చంద్రబాబు ఆపించాడు. అక్కడ కోరమ్ లేకపోయినా 6 మందే ఉన్నా వాళ్ల మనిషే గెలిచినట్లు డిక్లేర్ చేశాడు.రాష్ట్రానికి ముఖ్యమంత్రి స్థానంలో కూర్చుని ఎంపీపీ స్థానంలో బలం లేకపోయినా వ్యవహరిస్తున్న తీరు ఇది.కడప జిల్లా ప్రొద్దుటూరు నియోజకవర్గం గోపవరంలో ఉప సర్పంచ్ ఎన్నికలు చూస్తే..మనం 19 గెలిస్తే... వాళ్లు నలుగురిని ప్రలోభపెట్టారు.మన 15 మందిని పోలీసులే బందోబస్తు ఇస్తామ ని తీసుకుని పోయి టీడీపీ సభ్యులున్న విడిచిపెట్టారు.అంటే టీడీపీ వాళ్లు దౌర్జన్యం చేయమని వదిలేశారు. కౌంటింగ్ హాల్ లోకి వెళితే మన వాళ్లను లోపలకి పంపించరు కానీ వాళ్లను పంపిస్తారు.అక్కడ నకిలీ వార్డు మెంబర్లతో ఐడీ కార్డులు తయా రు చేశారు. అదే విషయం ఎన్నికల అధికారికి చెబితే అప్పుడు ఎన్నిక వాయిదా వేశారు. మరలా రెండో రోజు ఎన్నికలకు పిలిచి ఎన్నికల అధికారికి గుండెపోటు అని వాయిదా వేశారు. బలం లేనప్పుడు ఇలాంటివన్నీ చేస్తున్నారు .ఇక తుని నియోజక వర్గం లో 30కి 30 మనమే గెల్చాం. వాళ్ల దగ్గర బలం లేదు. అయినా వైస్ చైర్మన్ పోస్టు వాళ్లకే కావాలని అడ్డంకులు సృష్టించి, వాయి దాల మీద వాయిదాలు వేశారు. చివరకు మున్సిపల్ చైర్మన్ మహిళను బెదిరించి రిజైన్ చేయించేటట్టు చేశారు.ఇక అత్తిలిలో చూస్తే... అలాగే అత్తిలిలో 20 స్థానాలకు మనం 16 గెలిస్తే.. వాళ్లు 4 గెలిచారు. ఒకరు డిస్ క్వాలిఫై అయితే.. మన బలం 15, వాళ్లు నలుగురు ఉన్నారు... అంటే అక్కడ ఎన్నికల్లో మనం గెలవాలి.వాళ్లకు నెంబర్ లేదు కాబట్టి ఎన్నిక జరపకుండా వాయిదా మీద వాయిదా వేస్తున్నారు.ఇదీ రాష్ట్రంలో జరుగు తుంది. ఇంతటి దారుణమైన రాజకీయ వ్యవస్థల మధ్య మీ మీ ప్రాంతాల్లో ఇలాంటి ఘటనలు జరుగుతున్నా మీరంతా నిలబడ్డా రునా అక్కచెల్లమ్మలు చాలా గట్టిగా నిలబడ్డారు. అలాంటి సంఘటనలు విన్నప్పుడు చాలా సంతోషం అనిపించిన సందర్భా లున్నాయి. ఇలాంటి ఘటనలు జరుగుతున్న నేపథ్యంలో... ఈ ఎన్నికల్లో మీరు చూపించిన గొప్ప స్ఫూర్తితో చంద్రబాబు అనే వ్యక్తి ఇలాంటి తప్పుడు పనులు చేయడం తప్పు అనే సందేశం మీ ద్వారా వెళ్లింది. చాలా సంతోషం. రాబోయే రోజుల్లో మీరు చూపించిన ఈ స్ఫూర్తి చిరస్థాయిగా నిలబడుతుంది.కష్ట సమయంలో ఉన్న కార్యకర్తకు ఒక్కటే చెబుతున్నాను. ఈ కష్ట కాలంలో మీరు చూపించిన ఈ స్ఫూర్తికి, ఈ నిబద్ధతకు మీ జగన్ ఎప్పుడూ మీకు రుణపడి ఉంటాడు. రాబోయే రోజులు మనవే. కళ్లు మూసుకుంటే మూడేళ్లు గడిచిపోతాయి. ఈ సారి కచ్చితంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అఖండ మెజారిటీతో అధికారంలోకి వస్తుంది. ఈ సారి వచ్చినప్పుడు మీ జగన్ కార్యకర్తల కోసం కచ్చితంగా ఉంటాడు. జగన్ 1.0 పాలనలో కార్యకర్తల కోసం చేయాల్సినంత చేయలేకపోయి ఉండవచ్చు. మనం అధికారంలోకి వచ్చిన వెంటనే కోవిడ్ వచ్చింది. కోవడ్ సమయంలో రెండేళ్లు ప్రజల గురించి, వాళ్ల ఆరోగ్యం గురించే మొత్తం ఎఫెర్ట్ పెట్టాం.కాబట్టి కార్యకర్తలకు తోడుగా ఉండాల్సి నంత తోడుగా ఉండి ఉండకపోవచ్చు. కానీ జగన్ 2.0 లో అలా జరగదు. అందరికీ మాట ఇస్తున్నాను. కార్యకర్తలకు కచ్చితంగా అండగా ఉంటాను. కార్యకర్తల కోసం జగన్ ఎంత గట్టిగా నిలబడతాడో వచ్చే ఎన్నికల తర్వాత మీ జగన్ చేసి చూపిస్తాడు. చంద్రబాబునాయుడు మోసాలు క్లైమాక్స్ కి చేరాయి. చాలామం ది చంద్రబాబు మారి ఉంటాడని అనుకున్నారు. కానీ ఆయన మారలేదని చెబుతూ.. ఈ మధ్య కాలంలో మాట్లాడుతూ ఆయన పీ-4 అని కొత్త మోసం తీసుకొచ్చాడు. పీ-4 విధానం అంటే సమాజంలో ఉన్న 20శాతం పేదవారి బాగోగులు అన్నింటినీ 10 శాతం సంపన్నులకు అప్పగిస్తాడంట. ఈ మనిషి ఏం మాట్లాడుతున్నాడో అర్థం కావడం లేదు.అసలు చంద్రబాబుకు రాష్ట్రంలో ఎన్ని తెల్లరేషన్ కార్డులు ఉన్నాయో తెలుసా?. రాష్ట్రంలో 1.61 కోట్ల ఇళ్లు ఉంటే 1.48 కోట్ల వైట్ రేషన్ కార్డులు ఉన్నాయి.అంటే 90 శాతం మంది దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నారు. రాష్ట్రంలో కేవలం 8.60 లక్షల మంది మాత్ర మే ఆదాయపన్ను కడుతున్నారు. 25 లక్షల మంది ఐటీ ఫైల్ చేస్తున్నారు. అంటే 8.60 లక్షల మందికి 1.48 కోట్ల తెల్ల రేషన్ కార్డు దారులను అప్పగించాలి. అక్కడ కూడా మోసం చేస్తున్నాడు కేవలం 20 శాతం అంటున్నాడు. చంద్రబాబు చెప్పిన దానికి కనీసం 1000 మంది ముందుకు రారు. చంద్రబాబు చెప్పింది అవాస్తవమని, జరగదని అందరికీ తెలుసు. ఆయన డ్రామాలు ఆడుతున్నాడని ప్రజలకు తెలుసు. ప్రజలు నవ్వుకుంటున్నారు. ఆయన మాట్లాడినప్పుడు మీటింగ్ లో నుంచి ప్రజలు వెళ్లిపోతున్నారు. అయినా నేను చెప్పేది ప్రజలు నమ్మాల్సిందే అన్నట్టు అబద్దాలు మీద అబద్దాలు చెప్పుకుంటూ పోతున్నాడు. చంద్రబాబుకి తెలిసీ మోసం చేస్తున్నాడు.సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ ఎందుకు అమలు చేయడం లేదు అంటే.. రాష్ట్రం అప్పులు రూ.10లక్షల కోట్లు అంటాడు. ఆయన ప్రవేశపెట్టిన బడ్జెట్ డాక్యుమెంట్లలోనే రాష్ట్రం అప్పు రూ.6.50 లక్షల కోట్లు అని చూపించాడు. అందులో రూ.3.13 లక్షల కోట్లు ఆయన ప్రభుత్వం దిగిపోయేనాటికి ఆయన చేసిన అప్పులు అని తెలుసు. కానీ రాష్ట్రాన్ని భయంకరంగా చూపించాలని రూ.10 లక్షలు కోట్లు అని చెబుతున్నాడు. మరో రెండు రోజుల పోతే రూ.12 లక్షల కోట్లు అని రూ.14 లక్షల కోట్లు అని చెబుతాడు. కారణం సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ హామీలు ఎగ్గొట్టడానికే ఈ దిక్కుమా లిన అబద్దాలు చెబుతున్నారు.ఇలాంటి దిక్కుమాలిన అబద్దాలు, మోసాలతో రాష్ట్రంలో ప్రభుత్వం పాలన చేస్తున్నాడు. ఇలాంటి పాలన పోయి మరలా మాట చెబితే ఆ మాట మీద నిలబడే పాలన రావాలని, ప్రజలకు ఏదైనా సమస్య వస్తే ఆ సమస్యలను చూసి తపించే గుండె ఉండే మంచి పాలన రావాలని ప్రజలంద రూ మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారు. ఇలాంటి సందర్భాల్లో వైయస్సార్సీపీకి చెందిన నా అన్నదమ్ములు, అక్కచెల్లెమ్మలు నాకు అండగా నిలబడుతున్నందుకు మీ అందరికీ మరొక్కసారి హేట్సాఫ్ చెబుతున్నాను.



# పల్లెలు దేశానికి పట్టుకొమ్మలు...

**మూడు గ్రామాల్లో రూ కోటి 90 లక్షలతో 12 సీసీ రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు, మాజీ ఎంపీ సీతారామలక్ష్మి....**





అక్షరవిజేత,భీమవరం : పల్లెలు దేశానికి పట్టుకొమ్మ లని, గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందని, ఇదే నినాదం తో కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తోందని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజ నేయులు (అంజిబాబు) అన్నారు.భీమవరం మండలం లోని మూడు గ్రామాల్లో సుమారు రూ కోటి 90 లక్షల తో 12 సీసీ రోడ్లను బుధవారం ఎమ్మెల్యే అంజిబాబు, రాజ్య సభ మాజీ సభ్యురాలు తోట సీతారామలక్ష్మి ప్రారంభిం చారు. కొమరాడ గ్రామంలో రూ 91 లక్షల నిధులతో 5 సీసీ రోడ్లు, అనాకోడేరు గ్రామంలో రూ 39 లక్షలతో 5 సీసీ రోడ్లు, గొల్లవానితిప్ప గ్రామంలో రూ 60 లక్షలతో 2 సీసీ రోడ్లను మొత్తం రూ ఒక కోటి 90 లక్షల నిధులతో 12 సీసీ రోడ్లను ప్రారంభించారు. ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న పనులు, సమస్యల పరిష్కారానికి శ్రీకారం చుట్టమని, గ్రామాల అభివృద్ధితో అసలైన పండుగ వాతావరణం తీసుకొచ్చమని అన్నారు. గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కీలక అడుగు వేసిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో రహదారులపై గుప్పెడు మట్టెయినా వేయలేదని, ఎక్కడ చూసినా రహదారులు గోతుల మయంతో దర్శనమిచ్చేవని, కూటమి ప్రభుత్వం 9 నెలల్లోనే అన్ని రోడ్ల పనులను పూర్తి చేసి ప్రారంభించుకుం టున్నామని అన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు, కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు పాల్గొన్నారు.

## జెడ్పీటీసీ జయప్రకాష్ పుట్టినరోజు సందర్భంగా పట్టణంలో పలు సేవాకార్యక్రమాలు..







**సమాజ సేవలో అందరూ భాగస్వాములు కావాలి...**

అక్షరవిజేత,భీమవరం: సమాజ సేవలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని పలు వురువక్తలు అన్నారు.వీరవా సరం జనసేన జెడ్పీటీసీ గుండా జయప్రకాష్ నాయుడు పుట్టిన రోజు సంద ర్భంగా బుధవారం పట్టణంలో జెపి యూత్ ఆధ్వర్యం లోపలు సేవా కార్యక్రమా లను నిర్వహించారు.ముందు గా మావుళ్ళమ్మ, నందమూరి గరువు ఆంజనేయస్వామి దేవ స్థానంలో పూజలు నిర్వహిం చారు.వేంకటేశ్వర బధిర పాఠ శాలలోవిద్యార్థులకు విద్య సామాగ్రి, స్వీట్స్, బిస్కెట్స్, కూల్ డ్రింక్స్ పంపిణీ చేశారు.చిన అమిరంలోని ఇమ్మాన్యుయేలు అనాధ ఆశ్రమంలోని చిన్నారులకు, పెద అమిరంలోని అరుణో దయ మనో వికాస కేంద్రంలోని చిన్నారులకు అన్న అన్నదానం చేశారు. జనసేన రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి ఉండపల్లి రమేష్ నాయుడు, బిజెపి కో కన్వీనర్ చెరుకూరి వెంకట కృష్ణంరాజు, టిడిపి చిరుకూరి రామకృష్ణ చౌదరి కార్యక్ర మాలను ప్రారంభించి మాట్లాడారు. అనంతరం జె.పి టీం ఆధ్వర్యం లో జె.పి ఆఫీస్ నందు రక్తదాన శిబిరం మరియు అనంతరం కేక్ కటింగ్ నిర్వహించారు జెపి యూత్ సభ్యులు ఇటువంటి సేవా కార్యక్రమాలను నిర్వ హించడం అభినందనీయమని అన్నారు. సేవా కార్యక్రమాల తో తోటి వారికి స్ఫూర్తిగా నిల వాలని, అభిమానులు సమాజ సేవలో ఎల్లప్పుడూ ముందు ఉండా లని అన్నారు. కార్యక్ర మంలో మెగా ఫ్యాన్స్ పట్టణ అధ్యక్షు లు చల్లా రాము, జాడ చిన్నా, చింతా లక్ష్మణ్, మున గాల సంజయ్, నాగిడి శ్యామ్, బొంతు శ్రీనివాస్, గంధం భరత్ తదితరులు పాల్గొన్నారు.

## భూముల రీ సర్వే ప్రక్రియను అత్యంత పారదర్శకంగా నిర్వహించాలి

**- కలెక్టర్ మహేష్ కుమార్**



అక్షర విజేత అమలాపురం: భూముల రీ సర్వే ప్రక్రి యను అత్యంత పారద ర్శకంగా నిబద్ధత జవాబు దారీతనంతో భవిష్యత్తు లో ఎటువంటి వివాదాల కు ఆస్కారం లేకుండా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. బుధ వారం అమరావతి నుండి ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ఎన్ ప్రభాకర్ రెడ్డి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి రీ సర్వే పైలట్ గ్రామాలు, రెండవదశ రి సర్వే కార్యక్రమాల సన్నద్ధత 13 నోటిఫికేషన్ జారీ మొబైల్ యాప్, సర్వే బృందం యాప్ లో లాగిన్ అయ్యే ప్రక్రియ, యాప్ లో బృంద సభ్యులు పనితీరు తప్పనిసరిగా విజిబుల్ అయ్యే అం శాలు, నీటి తీరువా వ సూళ్ళు, ఇత్యాది అంశాలపై సమీక్షించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం నీటి తీరువా వసూళ్ల ముమ్మరం చేయా లని ఆదేశించిందని ఆ మేరకు ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు పైలెట్ గ్రామాలలో రిజర్వే ప్రక్రియను పూర్తి చేసి రెండవ దశలో మండలా నికి రెండు గ్రామాలు చొప్పున సర్వే నిర్వహ ణకు సన్నద్ధం కావాలని ఆదేశించారు ప్రభుత్వం ఇటీవల రీ సర్వే బృంద సభ్యులతో కూడిన మొబైల్ యాప్ ను రూపొం దించిందని ఈ యాప్ లో టీమ్ లో ఉన్న వీఆర్వో గ్రామ మండల సర్వేలు సర్వే డీటీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మరియు సర్వే ఏడి జిల్లా జాయింట్ కలెక్టర్ జిల్లా కలెక్టర్ లాగిన్ అవ్వాలని తెలిపారు ప్రతిరోజు ఈ యాప్ ద్వారా సభ్యులు రీ సర్వే ప్రక్రియపై సాధిం చిన పురోగతిని ఉన్నత స్థాయి అధికారులు పర్యవేక్షించడం జరుగు తుందన్నారు అదేవిధంగా రీ సర్వే డేటా మరి యు 6 (1) నోటీసులు ఈ యాప్ ద్వారానే సమర్పిం చాలన్నారు రైతుల సమ క్షంలోనే రీసర్వే చేయా లని,సంబంధిత రైతుతో పాటు, చుట్టు ప్రక్కల రైతులను కూడా పిలవా లని సూచించారు. భూముల రీ సర్వే ప్రక్రియను అత్యంత పారద ర్శకంగా నిబద్ధతతో భవిష్యత్తు లో ఎటువంటి వివాదాలకు ఆస్కారం లేకుండా చేపట్టాలన్నారు. భూముల రికార్డులను పరిశీలించారు. సర్వే నంబర్ల ఆధారంగా రైతు వారీగా భూ విస్తీర్ణం పై ఆరా తీశారు. గ్రామంలోని భూము ల వివరాలను సమగ్రంగా తెలియజేస్తూ, రీ సర్వే ను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. వెబ్ ల్యాండ్ రికార్డుల ప్రకారం రీ-సర్వే ప్రక్రి యను నిర్వహించాలని సూచించారు. సమగ్ర రీసర్వే లెక్కలు పక్కాగా ఉండాలన్నారు ప్రతి దశలో చేయాల్సిన పనులపై అప్రమత్తంగా ఉండాలన్నారు. సర్వేలో ఎక్కడా ఎలాంటి పొర పాట్లకు తావులేకుండా. కచ్చితత్వంతో కార్యకలాపాలు కొనసాగించాలని దశలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు గ్రౌండ్ ట్రూతింగ్ తర్వాత చేపట్టాల్సిన గ్రామ సభలు, గ్రౌండ్ వ్యాలిడేషన్ తదితరాలపై క్షేత్రస్థాయి సిబ్బందికి మార్గ నిర్దేశం చేయాలన్నారు రైతులకు ఖచ్చితమైన డేటాతో రికార్డులు అందిం చేందుకు అధికారులు,సిబ్బంది కృషిచేయాలని ఆదేశించారు. గ్రామంలోని ప్రతి రైతుకు. సర్వే నిర్వ హణ విషయాల్ని నోటీసు ద్వారా యాప్ ద్వారా తెలియజేయాలని సూచించారు రైతులకు ఏదైనా సర్వే ప్రక్రియపై సందేహాలుంటే క్షేత్రస్థాయి సిబ్బంది నివృత్తి చేయా లన్నారు వారితో సర్వే విషయమై వారికి నివృత్తి చేయాలన్నారు.గ్రామాలలో నిర్వహించే రీసర్వే సర్వే కార్యకలా పాలను ఎప్పటికప్పుడు సంబం ధిత రైతులకు ముంద స్తుగా తెలియజేస్తూ వారి సమక్షంలోనే సర్వే ప్రక్రియ నిర్వహించా లని సూచిం చాలన్నారు ఈ సర్వేతో రైతులకు ఏవిధంగా కచ్చితమైన కొలతలతో ముమ్మందు భూరికార్డులు అందుబాటులోకి వస్తాయో రైతులకు వివరించాలన్నారు రీసర్వే తర్వాత భూ హక్కు పత్రాలు తేడా లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ భూముల పరిరక్షణకు పటిష్ట చర్యలు చేపట్టాలని,ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి భూముల వర్గీకరణతో భూ రికార్డులను డిజిట లైజేషన్, చేయాలన్నారు.సమగ్ర వివరాలతో కూడి న రికార్డులను తయారు చేయాలని, భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. రికార్డుల తయారీలో రెవెన్యూ, అర్బన్ ల్యాండ్ విభాగం, రిజిస్ట్రేషన్ శాఖలు సమన్వయం వహించాలని, అందరి వద్ద ఒకేలాంటి రికార్డు ఉండేలా తగిన జాగ్రత్తలు వహించాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు పి శ్రీకర్, డి అఖిల కే మాధవి, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి కే ప్రభాకర్, ఎస్ డి సి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## 17వ వార్డులో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి పర్యటన

**ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్న బీవి .ఎమ్మెల్యే**





అక్షర విజేత ఎమ్మిగనూరు:ఎమ్మిగనూరు పట్టణంలోని స్థానిక 17వ వార్డు దోబీ ఘాట్ ప్రాంతంలో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర రెడ్డి. పర్యటించారు. వార్డులో పర్యటించి ప్రజలు నెలకొంటున్న తాగునీటి సమస్యను తెలుసుకున్నారు. వెంటనే తాగునీటి ట్యాంకర్లు, ఆ తర్వాత వాటర్ సిస్టమ్ ట్యాంక్ లను ఏర్పాటు చేయాలి మున్సిపల్ అధికారులకు ఆదేశించారు. అలాగే అదే వార్డులో ఉన్న ప్రభుత్వ పాఠశాను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కాసేపు పాఠశాలో ఉన్న విద్యార్థులతో ముచ్చటించారు. సరైన సమయానికి భోజనం అందిస్తున్నారా.. లేదా అంటూ విద్యార్థులతో అడిగి తెలుసుకున్నారు. పాఠశాలకు మున్సిపల్ కొళాయి ఏర్పాటు చేయాలని అక్కడ ఉపాధ్యాయులు ఎమ్మెల్యే కి విన్నవించారు.వారం రోజుల్లో పాఠశాలకు తాగునీటి కొళాయిను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అనంతరం కురువ ఫంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన నూతన బ్రిడ్జి నిర్మాణాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. వెంటనే దీనికి రహదారి ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి. మాట్లాడుతూ పట్టణంలోని ప్రతి వార్డును సుందరంగా తయారు చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమ న్నారు.గత వైసీపీ ప్రభుత్వంలో ఒక రోడ్డు వేసిన దాఖలాలు లేవని, కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రతి వార్డును అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తున్నామని తెలిపారు. కుటుంబ ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా పాలన కొనసాగిస్తున్నారని, ఒకపక్క సంక్షేమం మరోపక్క అభివృద్ధితో ముందుకు పోతున్నామని,మే నెలలో తల్లికి వందనం కార్యక్రమాన్ని శ్రీకారం చుడుతున్నామని తెలిపారు. అలాగే ఇప్పటికే ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నామని తెలిపారు. వచ్చేనెల నుండి ఏటీఎం కార్డు సైజు మాదిరిగా రేషన్ కార్డును అందిస్తున్నామని తెలిపారు. అరులైన వారందరూ కూడా రేషన్ కార్డులు కొరకు దరఖాస్తు చేసుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ 17 వ వార్డు ఇంచార్జి జయన్న, 16వ వార్డు ఇంచార్జి దాదా సాహెబ్, నాయకులు కామార్తి మహేష్, జిలాని బాషా, కౌన్సిలర్ వహీద్, నాయకులు రంగస్వామి గౌడ్, అంజి, మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి, డిఈ నీరజ, ఏఈ శరత్ చంద్ర, శానిటరీ ఇన్స్ పెక్టర్ శ్రీనివాసులు, సచివాలయ సిబ్బంది, టీడీపీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ అభివృద్ధి పనికి మోకాలు అడ్డుతున్న డ్రైనేజీ శాఖ





అక్షర విజేత కాట్రేనికోన:అమ్మ పెట్టదు అడుక్కోనివ్వదు అన్న సామెత చందాన డ్రైనేజీ శాఖ వ్యవహరిస్తున్న తీరు కాట్రేనికోన ప్రజానీకాన్ని విస్మయానికి గురిచేస్తుంది. మండల కేంద్రమైన కాట్రేనికోన ఓల్డ్ అయినాపురం డ్రైన్ గట్టు మానవ వ్యర్థాలు, చెత్త చెదారం తో దుర్వాసన వెదజల్లేది. ఈ విషయమైస్పందించిన సర్పంచ్ గంటి వెంకట సుధాకర్ ఈ రోడ్డును అభివృద్ధి పరిచేందుకు సంకల్పించారు. డంపింగ్ యార్డ్, స్మశానం వైపు వెళ్లే వారికి మార్గం మరింత సులభతరం చేశారు. పంచాయతీ తీర్మానం ద్వారా రోడ్డును అభివృద్ధి చేసేందుకు సంకల్పించారు. డ్రైనేజీ శాఖ ఏఈ మాధవ్ దీనిని అడ్డుకున్నారు. డ్రైనేజీ గట్టుపై రోడ్డు వేయకూడదని ఈ విషయమై తాసిల్దార్ కు ఫిర్యాదు చేశారు.ఈ విషయమై ఆయన మాట్లాడుతూ అధికారులైనా ప్రజాప్రతినిధులైన అభివృద్ధి చేసి చూపించాలని పేర్కొన్నారు. దీనిలో భాగంగా తమ కార్యాలయం ఎదురుగా మానవ వ్యర్థాలు విసర్జించే వారిని, చనిపోయిన జంతు కళేబారాలను విసిరి వేసే వారిని దీంతో ఈ ప్రాంతమంతా దుర్గంధం వెదజల్లేదని అన్నారు..రోడ్డు వేయడం వల్ల ఈ ప్రాంతం బాగుపడిందని,ఇప్పుడు ఆహ్లాదకరంగా ఉందనిఅన్నారు. కాట్రేనికోన పంచాయతీ పరిధిలో నిత్యం మండల స్థాయి అధికారులు సంచరించే ప్రాంతంలో సుమారు రెండున్నర ఎకరాలు డ్రైనేజీ భూమిని ఆక్రమించి కట్టడాలు నిర్మించారు. ఓల్డ్ అయినాపురం డ్రైన్లో అక్రమంగా వలకట్లు ఏర్పాటుచేసి నీరు సక్రమంగా ప్రవహించకుండా బరకాలు కట్టి తద్వారా ముంపుకు కారకలవుతున్న వారిపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల పంచాయతీ ప్రజలు సదరు అధికారిపైదుమ్మెత్తి పోస్తున్నారు. గతంలో పంచాయతీ సర్పంచ్ గంటి సుధాకర్ ఈ ప్రాంతంలో ఉన్న పందుల గుడిసెల తొలగింపుకు చర్యలు తీసుకోవడంతో పాటు గ్రావెల్ రోడ్డును కూడా వేయించారు.

## అల్లి పూడి గ్రామంలో ఫైలేరియా వ్యాధిగ్రస్తులకు కిట్లు పంపిణీ.....



అక్షర విజేత కోటనందూరు:కాకినాడ జిల్లా, తుని నియోజకవర్గం కోటనందూరు మండలం, పి కొట్టాం ఆరోగ్య కేంద్రం పరిధిలో గల అల్లిపూడి గ్రామంలో ఫైలేరియా వ్యాధిగ్రస్తులకు కిట్లుపం పిణీ చేశారు, జిల్లా ఫైలేరియా శాఖ ద్వారా జారీ అయిన టబ్, టవల్, సోపు, మగ్గుతో కూడిన 17 కిట్లను టిడిపి సీనియర్ నాయకుడు అంకంరెడ్డి బుల్లిబాబు చేతుల మీదుగా అందించారు.ఈ సందర్భంగా బుల్లిబాబు మాట్లాడుతూ ప్రభుత్వం అందించిన ఈ కిట్లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చింతకాయల కొండబాబు, పి కొట్టాం వైద్యాధికారి డా రాజశేఖర్, ఎచ్ వి జ్యోతి, కోటనందూరు పిహెచ్సి సూపర్వైజర్ బి విజయకుమార్, హెల్త్ అసిస్టెంట్ యం రాంబాబు, ఏఎన్ఎం ఏ శివరాణి, ఏం ఎల్ ఎచ్ పి పి .ఎస్తేరురాణి, ఆశా శ్రీవల్లి తదితరులు పాల్గొన్నారు.

## గ్రీవెన్స్ లో కొండిబ పంచాయితీ సమస్యలకై వినతి..



అక్షర విజేత అనంతగిరి:అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం కొండిబ పంచాయితీ లో గల వివిధ సమస్యలపై ఈ రోజు బుధవారం అరకులోయలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్-ఛార్జ్ ,ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ క్యాంప్ ఆఫీస్ లో నిర్వహించిన గ్రీవెన్స్ లో కొండిబ పంచాయితీలో గల వివిధ సమస్యల గూర్చి వినతి,ముఖ్యంగా రోడ్లు మరియు చెక్ డ్యామ్ సమస్యలను పరిష్కరించాలంటూ పంచాయితీ వాసులు వినతీ పత్రం అందించారు.అందుకు అరుకు టీడీపీ ఇన్-ఛార్జ్ సానుకూలంగా స్పందించి వెంటనే డి.ఇ కి ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమం లో పంచాయితీ టీడీపీ ఇన్ చార్జ్ కొర్రా అప్పన్న,గ్రామస్తులు జన్ని సింహాద్రి,సారా అప్పన్న(పీసా ఉపాధ్యక్షులు), గెమ్మెల సన్యాసి రావు(పీసా కార్యదర్శి) సోమేల మచ్చుబాబు, గెమ్మెల అప్పారావు,కొర్రా సన్యాసిదొరా,పంచాడి మోహన్, మిరియాల రాజు మరియు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు సదుపాయం కల్పించాలి!

**కోటేశ్వరరావు పడాల్**





అక్షర విజేత, హుకుంపేట :అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు నియోజకవర్గం హుకుంపేట మండలం జర్రకొండ పంచాయతీ బండగరువు గ్రామం మారుమూల గిరిజన ప్రాంత ప్రజలు రోడ్డు సదుపాయం లేక తీవ్రఇబ్బదులకు గురూ వుతున్నారు.విషయం తెలుసుకున్న హుకుం పేట మండల జనసేన పార్టీ మండల అధ్యక్షులు కోటేశ్వరరావు పడాల్ ఈరోజు గ్రామానికి సందర్శించి ప్రజలకు ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు.గ్రామస్తులు గేదలపాడు గ్రామానికి కిలోమీటర్ దూరంలో ఉన్న మా గ్రామానికి కనీసం రోడ్డు సదుపాయం లేక ఆరోగ్య సమస్యలు వచ్చినప్పుడు కనీసం అస్పత్రికి వెళ్లాలన్నా,వృద్ధులు, వికలాంగులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, మధ్యలో ఉన్న వాగు వర్ష కాలంలో పూర్తిగా పొంగిపోయి నీటి ప్రవాహం ఎక్కువ ఉండడం వాళ్ళ కనీస అవసరాలకు బయటకు వెళ్ళడానికి కల్వర్ట్ కూడా లేకపోయి తీవ్రంగా ఇబ్బంది పడుతున్నామని బాధను వ్యక్తపరిసారు. సమస్యను పరిష్కరించాలని జనసేన పార్టీ మండల అధ్యక్షులకు వినతిపత్రం అందజేశారు.విషయం తెలుసుకున్న తరువాత వెంటనే మీ సమస్యను అధికారుల దృష్టిలో పెట్టి సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తామని గ్రామస్థులకు తెలియజేయడమైనది.గ్రామస్తులు ఇన్ని ప్రభుత్వాలు వచ్చినా మా గోడును ఎవరు పట్టించుకోలేదు. కనీసం మీరైనా మా సమస్యను పరిష్కరిస్తారని ఆశభావం వ్యక్తం చేసారు. కార్యక్రమంలో బంద గరువు, గేదలపాడు గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఎస్సీ .హాస్టళ్లు ఏర్పాటుకు ఎమ్మెల్యే జయనాగేశ్వరెడ్డి కృషి అభినందనీయం.విద్యార్థి సంఘాలు



అక్షర విజేత ఎమ్మిగనూరు: ఎమ్మిగనూరులో, చాలా ఏళ్లుగా ఎస్సీ .హాస్టళ్లు లేకపో వడం వలన చాలా మంది విద్యార్థులు ఇబ్బందులు పడ్డారు. అని అనేక సార్లు గత వైసిపి ప్రభుత్వ హయాంలో కూడా పోరాటాలు చేయడం జరిగింది. అప్పట్లో ఈ ఉద్యమంలో విద్యార్థి సంఘాల నాయకుల పై అక్రమ కేసులు బనాయిం చడం జరిగింది అన్నారు. ప్రస్తుత ఎంఎల్ఏ .జయనాగేశ్వరెడ్డి.కి ఈ విషయం పలుమార్లు విన్నవించడంతో వెంటనే స్పందించి రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మరియు ఉన్నత అధికారాలకు దృష్టికి ఎంఎల్ఏ .తీసుకెళ్లడం వలన దీనికి సంబంధిం చిన పక్కా భవనాలకు ఏర్పాటుకు నిధులు ప్రభుత్వం విడుదల చేయడం జరిగింది అన్నారు అందుకు ఎంఎల్ఏ.కి అభినందలు తెలపడం జరిగింది అని విద్యార్థి సంఘాల నాయకులు రాజేష్,నాగరాజు, ఖాజా, సురేష్,ఆఫ్రిది, రఘునాథ్ ,కృష్ణ తెలిపారు అనంతరం ఎమ్మిగనూరులో ప్రభుత్వ ఐటిఐ కళాశాల ఏర్పాటు చేయాలినీ బీసీ హాస్టళ్లు ఏర్పాటు చేయాలని, కోసిగి ఎమ్మిగనూరు రహదారి పనులను ప్రారంభించాలినీఎంఎల్ఏ .జయనాగేశ్వర్ రెడ్డి.కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు దినకర్,అశోక్,విజయ్, వెంకటేష్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## తెరమీదకి జెంటిల్మెన్ ఒప్పందం.. ఉప్పలగుప్తం ఎంపీపీగా త్రినాథ?



అక్షర విజేత ఉప్పలగుప్తం: అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం నియోజకవర్గ పరిధిలోని ఉప్పలగుప్తం మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలుగా దంగేటి అచ్చుతా జానకి రాంబాబు పనిచేస్తున్నారు. ఆమెకి ఆ పదవి ఇచ్చే సమయంలో ఉప్పలగుప్తం ఎంపీటీసీ సభ్యురాలుగా ఉన్న చిక్కం త్రినాధకు చివరి ఒకటిన్నర సంవత్సరం ఇచ్చేలా ఒప్పందం కుదిరింది. త్రినాధకు మద్దతుగా మండలానికి చెందిన సీనియర్ వైసీపీ నాయకులు మోటూరి సత్యం కాపు పార్టీ నాయకులు బొత్స సత్యనారాయణ.తోట త్రిమూర్తుల వద్దకు పంచాయతీని తీసుకువెళ్లారు. ఈ పంచాయతీనీ రానున్న రోజుల్లో రెండు వర్గాలతో ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు చర్చించే అవకాశం ఉన్నట్లు ప్రచార సాగుతుంది.



## మతపరమైన ప్రదేశాలలో భద్రతా పరిరక్షణను మెరుగు పరిచేందుకు సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలి...

**కోట నందూరు ఎస్సై రామకృష్ణ.**



**అక్షర విజేత కోటనందూరు:**కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం కోటనందూరు మండలం మతపరమైన ప్రదేశాలలో భద్రతా పరిరక్షణను మెరుగుపరచేందుకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్న ప్రకటనను కోటనందూరు ఎస్ఐ శ్రీ టీ. రామకృష్ణ ఈరోజు(బుధవారం )చేశారు. కాకినాడ జిల్లా ఎస్పీ శ్రీ బిందుమాధవ్, ఐపీఎస్ ఆదేశాల మేరకు, పెద్దాపురం డిఎస్పి శ్రీ శ్రీహరి రాజు మరియు తుని రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జి .చెన్నకేశవరావు పర్యవేక్షణలో చర్చ్ లు, దేవాలయాలు, మసీదులు వంటి మతపరమైన ప్రదేశాల వద్ద తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా కోటనందూరు మండల పరిధిలో గల చర్చి ఫాస్టర్లతో సమావేశమై, నేరాల నిరోధంలో సీసీ కెమెరాల ప్రాముఖ్యతను ఎస్ఐ రామకృష్ణ వివరించారు. ప్రతి ప్రార్థన మందిరంలో సీసీ కెమెరాలను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్న సూచనలను అందించారు. ఇదే విధంగా మండలంలోని ప్రతి దేవాలయ కమిటీ సభ్యులకు, మసీదు పెద్దలకు కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్న సమాచారాన్ని త్వరలో అందజేస్తామని ఎస్ఐ తెలిపారు. ఈ చర్యల వల్ల మతపరమైన ప్రదేశాలలో భద్రత మెరుగుపడడమే కాకుండా, నేరాల నిరోధానికి కూడా ఇది సహాయకరంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈకార్యాక్రమంలో సంతోష్ కుమార్, గాబ్రియేల్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని క్రికెట్ టోర్నమెంట్



**అక్షర విజేత అనంతగిరి:**అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా అనంతగిరి జడ్పిటిసి కామ్రేడ్ దీసరి గంగరాజు ఆద్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్, అనంతగిరి మండల కేంద్రంలో నిర్వహించబడుతుంది. గిరిజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ యూత్ అధ్యక్షతన టోర్నమెంట్ నిర్వహించబడుతుంది. ఆసక్తి కలిగిన యువత అనంతగిరి మండల పరిధిలో గల యువకులు క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొనుటకు ఈ క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని జడ్పిటిసి కోరారు. ఫోన్ నెంబర్లు:9381188620 6302057448 9490159106

## ఆటిజం ఎవర్నెస్ డే...






**అక్షర విజేత కోటనందూరు:**కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం తుని మండలం ఆటిజం ఎవర్నెస్ డేను హెచ్ఎం సావిత్రి మేడం అధ్యక్షతన తుని భవిత సెంటర్లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఐ ఈ ఆర్ పి రాంబాబు మాట్లాడుతూ పిల్లల్లో ఆటిజం లక్షణాలు మూడు సంవత్సరాల వయసులో నిండకముందే కనిపిస్తాయని కారణం లేకుండానే ఏడవడం,పదేపదే అల్లరి చేయడం తల్లిదండ్రులు మాట్లాడేటప్పుడు కళ్ళల్లో కల్లో పెట్టి చూడకపోవడం, నలుగురిలోనూ కలకపోవడం ఒంటరిగా ఉండడానికి ఇష్టపడడం ఈలక్షణాల ద్వారా గుర్తించవచ్చని చెప్పడం జరిగింది. ఐఈఆర్పి శ్రీనివాస్ మాట్లాడుతూ ఆటిజం అధిగమిం చటానికి డాక్టర్ సలహా మేరకు మందులు వాడటం ,స్పెషల్ ఎడ్యుకేషన్ స్పీచ్ అండ్ లాంగ్వేజ్ థర్టీ ,కౌన్సిలింగ్ ద్వారా మంచి ఫలితం ఉంటుందని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో పిల్లల చేత కల్చర్ యాక్టివిటీస్ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెచ్ ఎం సావిత్రి మేడం టీచర్ మరియు భవిత సిబ్బంది పాల్గొన్నారు.

## చిటికెడు ఇంగువ.. పరగడుపున



ఇంగువ ఆహారపు రుచిని పెంచుతుంది. ఇందులో ఉండే ఔషధ గుణాలు అజీర్తి, గ్యాస్, మలబద్ధకం మొదలైన సమస్యల నుంచి ఉపశమనాన్ని ఇస్తాయి. యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలతో సమృద్ధమైన ఇంగువ నొప్పులను కూడా తగ్గిస్తుంది. కడుపు నొప్పి: ఇంగువలో ఉండే ఔషధ గుణాలు కడుపుబ్బరం సమస్యకు విరుగుడుగా పనిచేస్తాయి. చాలాసార్లు కడుపునొప్పికి కారణం గ్యాస్, కడుపుబ్బరం సమస్యలే. కాబట్టి, చిటికెడంత ఇంగువను పరగడుపున తీసుకుంటే ప్రయోజనకరంగా ఉంటుంది రక్తపోటు (బీపీ): ఇంగువ శరీరంలో బ్లడ్ క్లాట్స్‌ను నివారిస్తుంది. రక్త సరఫరాను మెరుగుపరుస్తుంది. రోజూ పొద్దునే ఇంగువ కలిపిన నీళ్లు తాగితే రక్తపోటు నియంత్రణలో సహాయకారిగా ఉంటుంది. తలనొప్పి: పరగడుపునే ఇంగువ తీసుకోవడం వల్ల తలనొప్పి బాధ నుంచి విముక్తి లభిస్తుంది. ఇంగువలో ఉండే యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు తలనొప్పి చికిత్సలో ఉపకరిస్తాయి. కాకపోతే, ఆయుర్వేదం లేదా అలోపతి ఏ విధానంలో అయినా దీన్ని ప్రత్యేక అవసరాల కోసం వాడినప్పుడు డాక్టర్‌ను సంప్రదించిన తర్వాతే తీసుకోవడం మంచిది.

## ఏప్రిల్ 22 న మాధవరం లో జరిగే అంబేద్కర్ కళారూపం నాటకాన్ని జయప్రదం చేయండి

**కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి యం .డి. ఆనంద్ బాబు**

**అక్షర విజేత మంత్రాలయం:**డాక్టర్ బాబా సాహెబ్ భీమ్ రావు అంబేద్కర్ జీవితచిత్రం ను ఆధునిక హంగులతో రాష్ట్ర వ్యాప్తంగా సామాజిక చైతన్య సాంస్కృతిక ఉత్సవాల పేరుతో కళారూపాన్ని వేయించే ప్రయత్నం చేస్తున్నామని, నాటకాలను కుల మత ప్రాంతాలకతీతంగా ఆదరించి జయప్రదం చేయాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ఆనంద్‌బాబు కోరారు. బుధవారం మంత్రాలయం మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ లాడ్జిలో కెవిపిఎస్ మండల నాయకులు సురేష్ అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సమావేశాన్ని ఉద్దేశించి కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ఆనంద్ బాబు, జిల్లా ఉపాధ్యక్షులు



హెచ్ జయరాజు, మండల కార్యదర్శి జి అంజి, మాజీ మండల అధ్యక్ష కార్యదర్శులు వీరేశ్, అనిల్ మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెలన్నర రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా అంబేద్కర్ జీవితాన్ని ప్రజలకు మరింత దగ్గర చేసే ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఆంధ్ర రాష్ట్రంలో నాటకాలు కర్నూలు జిల్లా మంత్రాలయం మండలం మాధవరం నుండి ఏప్రిల్ 22న ప్రారంభమై, 23న ఎమ్మిగనూరు, 24న ఏనుగు బాల, 25న ఉల్చాల, 26న కర్నూలు జిల్లా కేంద్రంలో నాటకాలను ప్రదర్శిస్తున్నామన్నారు. అటు నుండి నంద్యాల, అనంతపురం, సత్యసాయి, కడప జిల్లాల మీదుగా నాటకాలు వేస్తూ విజయవాడలో ముగుస్తుందన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత, హక్కుల ప్రదాత అంబేద్కర్ నాటకాలను అందరూ ఆదరించి జయప్రదం చేయాలని కోరారు. అనంతరం నాటకాలకు సంబంధించిన కరపత్రాలను వారు విడుదల చేశారు. సమావేశంలో కోసిగి మండల కార్యదర్శి రామకోటి హనుమంతు, అధ్యక్షులు ప్రకాష్, కౌతాళం మండల నాయకులు బసవ, బసవరాజు, మంత్రాలయం మండల నాయకులు దానేలు,... తదితరులు పాల్గొన్నారు.

## మంత్రాలయంలో ఘనంగా వై. ధరణి రెడ్డి జన్మదిన వేడుకలు జరుపుతూ కేక్ కట్ చేసిన వైస్సార్సీపీ మండల అధ్యక్షులు జి. భీమారెడ్డి. సర్పంచ్ తెల్ల బండ భీమయ్య

**అక్షర విజేత మంత్రాలయం:**కర్నూలు జిల్లాలోని మంత్రాలయం, ఎమ్మిగనూరు, ఆదోని, ఆలూరు నియోజకవర్గాల్లో పట్టు ఉన్న నాయకుడు వై. ధరణిధర్ రెడ్డి.ని వైస్సార్సీపీ మండల అధ్యక్షులు జి. భీమారెడ్డి అన్నారు. బుధవారం వైస్సార్సీపీ నేత వై. ధరణిధర్ రెడ్డి. జన్మదిన వేడుకలను పురస్కరించుకుని వైస్సార్సీపీ మండల ఉపాధ్యక్షులు మరియు సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన కేక్ కటింగ్ కార్యక్రమానికి జి. భీమారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా రాఘవేంద్ర సర్కిల్ లోని రాఘవేంద్ర స్వామి విగ్రహాలకు, దుర్గా మాత, గణపతి విగ్రహాలకు పూలమాలలు వేసి నమస్కరించారు. అనంతరం గోరుకల్లు కృష్ణ స్వామి నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం జంగం జగదీష్ స్వామి సోదరుడు జంగం వీరేష్ స్వామి ఏర్పాటు చేసిన అల్పాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైస్సార్సీపీ మండల అధ్యక్షులు జి. భీమారెడ్డి మాట్లాడుతూ గ్రామ దేవత మంచాలమ్మ, శ్రీ రాఘవేంద్రస్వామి,కోసిగి యల్లమ్మ, తారాపురం ఆంజినేయ్య, ఖాదర్ లింగా స్వామి ఆశీస్సులతో వై. ధరణిధర్ రెడ్డి.ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. అంతే కాకుండా ఎవ్వరైన ఆపదలో ఉన్నామని ఆయనను కోరితే వారిని ఆదుకోవ దంలో వై. ధరణిధర్ రెడ్డి.





అపన్నహస్తంగా నిలవడం గొప్ప విషయమన్నారు. భవిష్యత్తులో మా సోదరుడు ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి. తరహాలో నాలుగు నియోజకవర్గాల్లో ఎక్కడో ఒక చోట వై. ధరణిధర్ రెడ్డి.కి అవకాశం కల్పిస్తే విజయం సాధించ దం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అంతకుముందు మంత్రాలయం గ్రామంలో వెలసిన అన్ని దేవాలయాల్లో దేవత మూర్తులకు వైస్సార్సీపీ మండల ఉపాధ్యక్షులు, సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య ఆధ్వర్యంలో నారికేళాలు సమర్పించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జి. భీమారెడ్డి రెడ్డి,తెల్లబండ్ల భీమయ్య కు నాయకులు అబ్రహం, ఆనంద్ పూలమాలలు వేసి శాలువ కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పులికుక్క రాఘవేంద్ర, ఉప సర్పంచ్ లు హెూటల్ పరమేష్, వీరనాగప్ప ఎంపిటిసి సభ్యులు వెంకటేష్ శెట్టి, మాజీ వ్యవసాయ సలహా మండలి సభ్యులు మల్లికార్జున, జనార్దన్ రెడ్డి, వడ్డే నారాయణ, శివకుమార్, బూదూరు జక్కయ్య ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రవాద గ్రూపులకు మద్దతు.. అమెరికాలో విదేశీ విద్యార్థుల పై ఏఐ నిఘా

అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ (Donald Trump) రెండోసారి బాధ్యతలు చేపట్టిన తర్వాత.. అక్కడి విదేశీ విద్యార్థుల (international students) పరిస్థితి ఆందోళనకరంగా మారింది. ఎట్నుంచి ఏ ముప్పు వచ్చి మీదపడుతుందోనని వారంతా బిక్కుబిక్కు మంటూ గడుపుతున్నారు. ఈ క్రమంలో దేశ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని ఆరోపిస్తూ కొందరు విదేశీ విద్యార్థులపై ట్రంప్ యంత్రాంగం బహిష్కరణ వేటు వేసిన విషయం తెలిసిందే.వారు స్వచ్ఛందంగా అమెరికాను వదిలిపెట్టి వెళ్లిపోవాలంటూ వందలాది మందికి యూఎస్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్టేట్ (డీఓఎస్) నుంచి ఇటీవలే ఈ-మెయిళ్లు అందాయి. హమాస్ అనుకూల ఉగ్రవాద గ్రూపులకు (pro-Hamas activism) మద్దతిస్తున్న విదేశీ విద్యార్థులతోపాటు.. ఆందోళనల్లో పాల్గొన్న వారిని, జాతి వ్యతిరేక సందేశాలను సామాజిక మాధ్యమాల్లో షేర్, లైక్ చేసిన వారిని స్వచ్ఛందంగా దేశం విడిచి వెళ్లిపోవాలంటూ ఈమెయిల్స్‌లో పేర్కొన్నారు. ఇలా అందుకున్న వారిలో భారతీయులు కూడా ఉన్నట్టు తెలిసింది. ఈ



నేపథ్యంలో ట్రంప్ యంత్రాంగం మరో కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. విదేశీ విద్యార్థులపై నిఘా పెట్టేందుకు ఏఐ టెక్నాలజీని వినియోగిస్తున్నట్లు తెలిసింది. ఉగ్రవాద గ్రూపులకు మద్దతిస్తున్న విదేశీ విద్యార్థులను గుర్తించడం తో పాటు సోషల్ మీడియాలో వారికి అనుకూల పోస్టులు పెడుతున్న వారిని గుర్తించేందుకు ఏఐ సాంకేతికతను వినియోగిస్తున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఏఐ టెక్నాలజీతో అంతర్జాతీయ విద్యార్థులపై నిఘా పెట్టే ఈ కార్యక్రమానికి విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో నాయకత్వం వహిస్తున్నారని విదేశాంగ శాఖ సీనియర్ అధికారులు తెలిపారు. 2023 అక్టోబర్ 7న హమాస్ ఇజ్రాయెల్‌పై దాడి చేసిన నాటినుంచి ఇప్పటివరకు వారికి మద్దతుగా ఎవరెవరు సోషల్ మీడియా ఖాతాల్లో పోస్టులు చేశారు, ఎవరు వాటిని లైక్, షేర్ చేశారనే విషయాలు తెలుసుకోవడానికి విదేశీ విద్యార్థుల సోషల్ మీడియా ఖాతాలను స్కాన్ చేస్తున్నట్లు తెలిసింది.

## లక్ష్మణ ఫలం అందించే ప్రయోజనాల గురించి విన్నారా..? కనిపిస్తే విడిచిపెట్టకండి..!

మీరు ఎప్పుడైనా లక్ష్మణ ఫలం గురించి విన్నారా..? ఈ పండు మన దేశంతోపాటు కరేబియన్ దీవులు, మధ్య అమెరికాలో ఎక్కువగా పండుతుంది. ఈ చెట్లు 6 మీటర్ల ఎత్తు వరకు పెరుగుతాయి. ఆకుపచ్చ రంగులో హృదయం ఆకారంలో ఈ పండు ఉంటుంది. మీద ముళ్ల వంటి నిర్మాణాన్ని కలిగి ఉంటుంది. లక్ష్మణ ఫలం ఆకుపచ్చగా చూసేందుకు ఎంతో ఆకర్షణీయంగా ఉంటుంది. ఈ పండు తీపి, పులుపు రుచులను కలిగి ఉంటుంది. దీన్ని చాలా మంది చూసి ఉండరు. కానీ కొందరు దీన్ని ఎంతో ఇష్టంగా తింటారు. లక్ష్మణ ఫలంలోనూ 119 రకాలకు చెందిన పండ్లు ఉన్నాయి. 100 గ్రాముల లక్ష్మణ ఫలాన్ని తింటే మనకు 81.2 గ్రాముల మేర నీరు లభిస్తుంది. 66 క్యాలరీల శక్తి లభిస్తుంది. చక్కెర 13.5 గ్రాములు, ప్రోటీన్లు 1 గ్రాము, పిండి పదార్థాలు 16.8 గ్రాములు, ఫైబర్ 3.3 గ్రాములు లభిస్తాయి.లక్ష్మణ ఫలాన్ని తింటే క్యాల్షియం, ఐరన్, మెగ్నిషియం, ఫాస్ఫరస్, పొటాషియం, సోడియం, విటమిన్ సి కూడా అధికంగానే లభిస్తాయి. అందువల్ల ఈ పండ్లను పోషకాలకు గనిగా చెబుతారు. ఈ పండ్లలో అధిక శాతం నీరే ఉంటుంది. కనుక వేసవిలో ఈ పండ్లను తింటే శరీరం కోల్పోయిన ద్రవాలను తిరిగి పొందవచ్చు. డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉంటారు. శరీరంలోని ఎలక్ట్రోలైట్స్ సమతుల్యంలో ఉంటాయి. వేసవి తాపం నుంచి ఉపశమనం లభిస్తుంది. లక్ష్మణ ఫలంలో క్యాలరీలు కూడా తక్కువగానే ఉంటాయి. కనుక బరువు తగ్గాలనుకునే వారికి ఈ పండు మంచి ఆప్షన్ అని చెప్పవచ్చు. దీన్ని తింటే ఎక్కువ సేపు ఉన్నా కడుపు నిండిన భావనతో ఉంటారు. ఆకలి వేయదు. దీని వల్ల జంక్ ఫుడ్ తినాలనే కోరిక తగ్గుతుంది. ఇది బరువు తగ్గేందుకు సహాయ పడుతుంది.జీర్ణ



సమస్యలకు ఔషధం..లక్ష్మణ ఫలంలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణశాయ ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తుంది. తిన్న ఆహారం సరిగ్గా జీర్ణం అయ్యేలా చేస్తుంది. అజీర్తి ఉండదు. గ్యాస్, అసిడిటీ, కడుపు ఉబ్బరం సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. మలబద్ధకం తగ్గుతుంది. లక్ష్మణ ఫలంలో అధికంగా ఉండే క్యాల్షియం ఎముకలు, దంతాలను దృఢంగా, ఆరోగ్యంగా ఉంచుతుంది. ఈ పండ్లలోని ఐరన్ శరీరంలో హిమోగ్లోబిన్ తయారీకి దోహదం చేస్తుంది. దీంతో రక్తం తయారవుతుంది. రక్తహీనత తగ్గుతుంది. లక్ష్మణ ఫలంలో ఉండే మెగ్నిషియం కండరాల నొప్పులను తగ్గిస్తుంది. వ్యాయామం చేసిన వారు, శారీరక శ్రమ చేసిన వారు ఈ పండ్లను తింటే ఒళ్లు నొప్పులు త్వరగా తగ్గుతాయి. రాత్రి పూట కాలి పిక్కలు పట్టుకుపోయే సమస్య ఉన్నవారు ఈ పండ్లను తింటుంటే ఉపశమనం లభిస్తుంది. ఎముకల దృఢత్వానికి..లక్ష్మణ ఫలంలో ఉండే ఫాస్ఫరస్ ఎముకల సాంద్రతను పెంచుతుంది. దీని వల్ల వృద్ధాప్యంలో వచ్చే ఆర్థరైటిస్ వంటి సమస్యలు రాకుండా నివారించవచ్చు. ఈ పండ్లలో ఉండే విటమిన్ సి రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. దీంతో శరీరం వ్యాధులు, ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాటం చేస్తుంది. అలాగే విటమిన్ సి వల్ల చర్మం కూడా ఆరోగ్యంగా ఉంటుంది. ముఖంపై ఉండే మొటిమలు, మచ్చలు పోతాయి. చర్మం కాంతివంతంగా మారి సహజసిద్ధమైన నిగారింపును సొంతం చేసుకుంటుంది. లక్ష్మణ ఫలం క్యాన్సర్ కణాలను సైతం నాశనం చేయగలదు. ఈ విషయాన్ని సాక్షాత్తూ సైంటిస్టులు తమ పరిశోధనల ద్వారా వెల్లడించారు. ఈ పండ్లను తింటే పలు రకాల క్యాన్సర్లు రాకుండా అడ్డుకోవచ్చు. మూత్రాశయ ఇన్‌ఫెక్షన్లు సైతం తగ్గిపోతాయి. ఇలా లక్ష్మణ ఫలం మన ఆరోగ్యానికి చేసే మేలు అంతా ఇంతా కాదు.

Printed, published and owened by B.ANILKUMAR,H.NO:2-6, tharigoppula,jangaon dist; pin : 506224, Telangana state.published at DAIWIK PUBLICATIONS Pvt.ltd. printed at SNEHITHA PRINTERS, H.NO: 2-6, tharigoppula,jangaon Dist.pin : 506224, Telangana state.Editor : B.ANILKUMAR,Title code : TELTEL/2021/81079 ,Cell : 7702866885.vijethatelugudaily@gmail.com